నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 01, మే 2023
16 పేజీలు







# యాదాద్రి స్వామి వారి దర్శనానికి భక్తుల కష్టాలు

2లో...



# వరుస ప్రకృతి వైపరిత్యాలతో.. రైతన్నకు.. వణుకు

2 లో..

- కర్షకులకు తప్పని కన్నీరు
- అకాల వర్షాలతో నీటిలో కొట్టుకపోతున్న ధాన్యపు రాశులు
- నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతాంగం
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

గుండాల ప్రభాతవార్త: వరుస ప్రకృతి వైపరిత్యాలతో రైతాంగం కాకా వికలం అవుతోంది. గత నెలలో కురిసిన అకాల వర్షాలతో ఆగమాగం అయిన అన్నదాతలపై ప్రకృతి మరోమారు కన్నెర్ర చేసింది. గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో కల్లాలకు చేరిన ధాన్యపురాశులు వరద నీటికి కొట్టుకపోయి కర్షకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.



# చారిత్రాత్మకమైన చైతన్య దినం

- ప్రపంచ శ్రామిక దినం మేడే
- కార్మికుల హక్కుల చరిత్రలో ముఖ్యమైన రోజు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ

యాంత్రిక యుగం రాకముందు మనిషి గంటల కొద్ది పని చేసేవాడు అదొక బానిస బతుకు. మనిసి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏ విధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ చైతన్యం కూడా పెరిగాయి, అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. మేడే ఒక చారిత్రాత్మకమైన చైతన్య దినం.

ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకుంటున్న సమయంలో మేమూ మనుషలమే మా శక్తి కూడా పరిమితులు ఉంటాయి, ఈ చాకిరి మేము చేయలేము అని పనిముట్లని వదిలేసి, ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాటం చేసి, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం, కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనం. 24 గంటలలో 8 గంల పని, ఎనిమిది గంటలు

2లో..

## ధాన్యం సేకరణ..

# ప్రత్యేక అధికారుల నియామకం

**కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు**



సూర్యాపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: ధాన్యం సేకరణను సమర్ధవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రత్యేక అధికారులతో పాటు, గతంలో ప్రత్యేక అధికారులు కేటాయించి మండలాలకు నియామకం చేపట్టారు. ప్రస్తుతం నియమించిన ప్రత్యేక అధికారులు మండాలాల్లో వరి ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలని, కొనుగోలు చేసిన ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్, పాటిల్ హేమంత్ కేశవ్ పర్యవేక్షణలో ప్రత్యేక అదికారులు పనిచేస్తారని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ప్రవేశ గురుకుల పరీక్ష

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 40 కేంద్రాలు ఏర్పాటు

2లో..

# కాంగ్రెస్ పాలనతోనే సబ్బండ వర్గాలకు సంక్షేమం



2 లో..

ఆలేరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: సబ్బండ వర్గాల సంక్షేమ కాంగ్రెస్ పాలనతోనే సాధ్యం అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీనివాసపురం పటేల్ గూడెం గుండ్ల గూడెం శివలాల్ తండా గ్రామాల మీదుగా పీపుల్స్ మార్పు పాదయాత్ర చేస్తూ ముందుగా డోల్ కళాకారులతో పోతురాజు విన్యాసాలతో గిరిజనుల నృత్యాలతో విన్యాసాలు చేస్తూ పాదయాత్ర సాగించారు. పటేల్ గూడెం గ్రామ సమీపంలో కార్నర్ మిటింగ్ నిర్వహించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనీ అమ్మను అదికారంలోకి రానివ్వకపోవడం దుర దృష్టకరమన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వేగవంతం అవుతుందని చెప్పి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వాటిని శిలా విగ్రహాలుగా ఉంచడం బాదాకరమన్నారు. రోజురోజుకు కురుస్తున్న బారీ వర్షాలకు రైతులు కల్లాల్లో దాన్యం పోసి ఎప్పుడు కొంటారని

## వరుస దెబ్బలతో వణికిపోతున్న వ్యవసాయ రైతాంగం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధానంగా మండలంలోని గుండాల, తుర్కలషాపురం, వస్తా కొండూరు, పెద్దపడిశాల, మాసానిపల్లి, మరిపడిగ, సుద్దాల అనంతారం, వెల్మజాల తదితర గ్రామాలు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి వచ్చిన ధాన్యపురాశులు రైతుల కళ్ళ ఎదుటనే వరద ప్రవాహానికి పూర్తిగా కొట్టుకపోయిన సంఘటన చూసి వ్యవసాయ రైతన్న కన్నీరు అవుతుంది. రైతులు పడుతున్న అరిగోసలను చూసి ప్రతి ఒక్కరు చలించిపోతున్నారు. తూకం వేసిన ధాన్యం బస్తాలు సకాలంలో ఎగుమతికి నోచుకోక ఒకవైపు, తడిసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మిల్లర్లు పెడుతున్న కొర్రీలు అన్ని ఇన్ని కావు. ఫలితంగా ధాన్యం కొనుగోలు నిర్వహకులు సైతం ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లా అధికార యంత్రాంగం సైతం అకాల వర్షాలతో ఆగమాగం అయిన అన్నదాతలు ఆదుకోవడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడానికి మొగ్గు చూపడం లేదని వ్యవసాయయ రైతాంగం దుమ్మెత్తి పోస్తుంది. గత మూడు రోజులు కురుస్తున్న వర్షాల ఫలితంగా అనేక గ్రామాల్లో ధాన్యపురాశులు మొలకెత్తుతున్న సంఘటనలను చూసి ప్రతి ఒక్కరు చలించిపోతున్న బక్క చిక్కిన బక్క రైతుల గోస మాత్రం తీరడం లేదు. చేతికొచ్చిన పంట నోటికందకుండా పోవడంతో ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తూ పంటను కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ధాన్యం కుప్పల వద్ద కాపలా ఉంటున్నారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా పరిశీలిస్తున్నారు.

ఇది ఇలా ఉంటే తడిసి ముద్దయిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేలా ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి వ్యవసాయ రైతాంగానికి ఉపశమనం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత నెలలో కురిసిన అకాల వర్షాలతో నష్టపోయి పూర్తిగా కోలుకోక ముందే ఉన్న కొద్దిపాటి ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చుకున్న ధాన్యం మరోమారు ప్రకృతి కన్నెర్ర చేసి అపార నష్టం కలిగించింది. ఇటువంటి ఉపద్రవాన్ని గత దశాబ్ద కాలంలో ఏనాడు చూడలేదని, వ్యవసాయ రైతాంగం దిక్కుతోచని స్థితిలో సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇటువంటి ఆపదకాలంలో అన్నదాతలకు ఏ మేరకు బాసటగా నిలుస్తారో వేచి చూడాల్సిందే..

## యాదాద్రి స్వామి వారి దర్శనానికి భక్తుల కష్టాలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదాద్రి స్వామి వారి దర్శనానికి ప్రతి శని, ఆదివారం సెలవు రోజులలో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అయితే ఈ సమయంలో భక్తులు ఎక్కువ ఉండడంతో ధర్మ దర్శనం క్యూలైన్‌లలో ఒత్తిడి తోపులాటలు తట్టుకోలేక స్వామి వారి దర్శనానికి ఇబ్బంది కలుగకుండా త్వరగా దర్శించుకోవాలని అనుకుని భక్తులు ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో రూ.150లు టిక్కెట్ కొనుక్కొని స్వామివారిని దర్శించుకుంటారు. యాదాద్రి ఆలయంలోకి ప్రత్యేక దర్శనం క్యూలైన్ ప్రత్యేకంగా నిర్మించకపోవడడంతో రూ.150లు క్యూలైన్ కేవలం ఆలయ బయటి ప్రాకారం నుండి కేవలం తాళ్ళు సహాయంతో తాత్కాలికంగా లైన్‌లో పంపిస్తుండడంతో రూ.150 కొనుక్కొని స్వామి వారి దర్శనానికి వెళ్ళే భక్తులు ఆ క్యూ లైన్‌లో నిలబడి వెళ్తున్న క్రమంలో మధ్యాహ్నం 12 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రాజభోగం అనగా ఆరగింపు సమయంలో ఒక గంట సేపు భక్తులకు ఎలాంటి దర్శనాలు లేకపోవడంతో క్యూలైన్‌లను నిలిపివేస్తున్నారు. ఈ సమయంలో ప్రత్యేక దర్శనం క్యూలైన్ సరిగా లేకపోవడంతో టిక్కెట్ కొనుకున్న భక్తులు ఒక గంట సేపు అందరూ గుంపులు గుంపులుగా నిలబడి వేచి చూస్తుంటారు. ఆలయ తలుపులు తెరవగానే భక్తులు ఒక్కసారిగా ఒకరిని ఒకరు నెట్టుకుంటూ చిన్నపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు, ఆడవారు అని చూడకుండా ఒకరిని ఒకరు తోసుకుంటూ రావడంతో టిక్కెట్టు కొనుక్కొని స్వామివారిని ప్రశాంతంగా త్వరగా దర్శించుకోవాలి అనుకునే భక్తులకు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు. ఇక ఈ తోపులాట జరిగే సమయాల్లో ఆలయ అధికారులు సిబ్బంది ఎస్‌పీఎఫ్ సిబ్బంది వారిని కట్టడి చేసే ప్రయత్నంలో విఫలమవుతున్నారు. కనీసం ఎంతమంది టిక్కెట్లు తీసుకున్నారు లేదా ఎంతమంది ఆలయంలోకి సెల్‌ఫోన్‌లు తీసుకెళ్తున్నారు అనే విషయంపై ఒకరి ఒకరిగా చెక్ చేసే వీలు లేకపోవడంతో ఆలయంలోకి సెల్‌ఫోన్‌లు తీసుకెళ్ళడం చాలా మంది టిక్కెట్లు కొనాలి వాళ్ళు ఆ క్యూలైన్‌లో కలిసి తోసుకుంటూ వెళ్లడంతో టిక్కెట్ కొన్న వారిని ఇబ్బంది పెడుతూ స్వామి వారి దర్శనానికి వెళ్తుండడంతో టిక్కెట్ కొనుక్కొని వెళ్ళే భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా భక్తుల కోరిక మేరకు యాదాద్రి దేవాలయ అధికారులు పట్టించుకుని పటిష్టమైన ప్రత్యేక దర్శనం క్యూలైన్ నిర్మాణం చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేయాలని భక్తులు కోరుకుంటున్నారు.

## ప్రశాంతంగా ప్రవేశ గురుకుల పరీక్ష

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 40 కేంద్రాలు ఏర్పాటు

### పరీక్షకు 8072 మంది విద్యార్థుల హాజరు

### పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

నడిగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకులాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియెట్, డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి గాను ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారుల కంట్రోల్‌లో పరీక్ష నిర్వహించారు. బిసి రెసిడెన్షియల్, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో ప్రవేశానికి గాను నిర్వహించిన ప్రవేశ పరీక్ష పకడ్బందీగా జరిగింది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షను నిర్వహించారు. అర్ధగంట ముందుగా విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. తనిఖీలు చేసి విద్యార్థులను కేంద్రాల్లోకి పంపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్, మంచినీటి తదితర సౌకర్యాలను కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఓఎంఆర్ పద్దతిపై ప్రవేశ పరీక్ష జరిగింది. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఓఎం ఆర్‌ను పూర్తి చేసే విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయకుండా ఇన్విజిలేటర్లు ముందుగానే సూచనలిచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు ఇన్విజిలేటర్లకు తగిన సూచనలిచ్చి విద్యార్థులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకున్నారు. నల్లగొండ జిల్లాలో 22 పరీక్షా కేంద్రాలు, సూర్యాపేట జిల్లాలో 12 పరీక్షా కేంద్రాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 పరీక్షా కేంద్రాలు మొత్తంగా 40 పరీక్షా కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు నల్లగొండ రీజియన్ సమన్వయ అధికారిణి షకీనా తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి గాను నిర్వహించిన పరీక్షకు నల్లగొండ జిల్లాలోని 22 పరీక్షా కేంద్రాల్లో 4393 మంది విద్యార్థులకు గాను 3974 మంది హాజరయ్యారు. 419 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్‌సీవో షకీనా తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని 12 కేంద్రాల్లో 2242 మంది విద్యార్థులకు గాను 1996 మంది విద్యార్థులు హాజరు కాగా 246 మంది గైర్హాజరయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో 1319 మంది విద్యార్థులకు గాను 1165 మంది విద్యార్థులు హాజరు కాగా 154 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ ప్రవేశ పరీక్షకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7954 మంది విద్యార్థులకు 7135 మంది హాజరు కాగా 819 మంది గైర్హాజరైనట్లు ఆమె తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి గాను నల్లగొండ జిల్లాలో 599 మంది విద్యార్థులకు గాను 497 మంది హాజరు కాగా 102 మంది గైర్హాజరయ్యారు. సూర్యాపేట జిల్లాలో 314 మంది విద్యార్థులకు గాను 277 మంది హాజరు కాగా 37 మంది గైర్హాజరయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 181 మంది విద్యార్థులకు గాను 163 మంది హాజరు కాగా 18 మంది గైర్హాజరయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షకు 1094 మంది విద్యార్థులకు గాను 937 మంది హాజరు కాగా 157 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి గాను నిర్వహించిన ప్రవేశ పరీక్షకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 9048 మంది విద్యార్థులకు గాను 8072 మంది హాజరు కాగా 976 మంది గైర్హాజరైనట్లు ఆర్‌సీవో షకీనా తెలిపారు. ఇదిలా ఉండగా పరీక్షా కేంద్రాలను అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ శీనయ్య, ఆర్‌సీవో షకీనా, మూడు జిల్లాల డీసీవోలు భిక్షమయ్య, అన్నపూర్ణ, వెంకటరెడ్డిలు తనిఖీ చేశారు. ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారో అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పకడ్బందీ పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకున్నారు.

## చారిత్రకమైన చైతన్య దినం

(మొదటి పేజీ తరువాయి..)

విశ్రాంతి, ఇంకా ఎనిమిది గంటలు వినోదం అన్నవి పోరాటం ద్వారా సాధించుకున్నారు. 1923లో మొదటిసారిగా భారతదేశంలో మేడేను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడం మూలంగా అప్పటి నుంచే కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. 1985 తర్వాత చోటు చేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసఘటిత కార్మిక వర్గాల, కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. ప్రపంచీకరణ వలన 100 సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడం లేదు. అందుకే ఈ రోజును సంస్మరణ దినంగా, కార్మికుల హక్కుల దినంగా జరుపుకుంటారు. భారతదేశంలో ఈ రోజు సెలవు దినం కార్మికులంతా ఐక్యత సాధించడం కోసం, ఈ రోజు సమావేశాలు ఏర్పాటు చేసుకు భవిష్యత్తు ప్రణాళికల కోసం హక్కులు సాధించడం కోసం చర్చించుకుంటారు.

## సబండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పాలనతోనే సాధ్యం: భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి..)

ఎదురుచూస్తున్నారు. పటేల్ గూడెం గ్రామానికి చెందిన రైతు కొండ రాఘవరెడ్డి వరి ధాన్యం పరిశీలించి తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక దళారులను ప్రోత్సహిస్తూ తక్కువ ధరకే విక్రయించేలా చేస్తున్నా రన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కుంబం అనిల్ కుమార్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే కుడుదుల నాగేష్, కాంటెస్ట్ ఎమ్మెల్యే కల్లూరి రామచంద్రరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కానాజు వెంకటేశ్వరరాజు, ఎంపీపీ గందమల్ల అశోక్, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, వట్టిపల్లి సిద్దిరాజు, అంగడి ఆంజనేయులు, బంద్రు జహంగీర్ పాల్గొన్నారు.

## స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభకు తరలివెళ్ళిన కార్యకర్తలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపక అధ్యక్షుడు డా.విశారధన్‌మహారాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభకు దుమ్ముగూడెం మండలం నుండి దళిత శక్తి ప్రోగ్రాం కార్యకర్తలకు భారీగా తరలి వెళ్ళారు. హైద్రాబాద్‌లోని ఎల్.బి.నగర్ స్టేడియం వద్ద జరగనున్న పాదయాత్ర ముగింపు సభకు దళిత శక్తి జెండాను ఊపి కార్యకర్తలు బయలుదేరారు. రాష్ట్రంలో దొరల పాలన పోయి బహుజనుల పాలన రావాలనే లక్ష్యంగా విశారధన్ మహారాజ్ ఈ పాదయాత్రను చేపట్టారని ఈ సందర్భంగా ఆ పార్టీ కో.ఆర్డినేటర్ చంటి మహారాజ్, క్రాంతి మహారాజ్, నర్సింహా, నాగరాజు, రమేష్, శ్రీనులు తెలిపారు.

## గోండ్వానా గర్జన మహాసభలను జయప్రదం చేయండి -జీఎస్‌పీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం సుందరయ్య నగర్ కాలనీలో ఆదివారం జిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పాయం నారాయణ అధ్యక్షతన సమావేశంలో జీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ సొందే వీరయ్య మాట్లాడుతూ.. 2023 డిసెంబర్ 24, 25, 26వ తేదీలలో భద్రాచలంలో గోండ్వానా మహాసభలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 1996 పార్లమెంటు చట్టం గౌరవిస్తూ రాజీవ ప్రభుత్వము జీవో నెంబర్ 45ను జారీ చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. భద్రాచలంలో జరిగే గోండ్వానా మమాసభలో అలనాటి రిటైర్డ్ ఐఏఎస్ బీడీ శర్మ, కే.బాలగోపాల్, మానవ హక్కుల వేదిక కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.జనార్దన్‌రావు, ఆలోచన విధానంపై చర్చించి తీర్మానాలు ప్రభుత్వానికి సమర్పిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముక్తి జనార్ధన్‌రావు, పాయం సన్యాసి కోర్సం కేశ్వరావు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై సీఎం కేసీఆర్ తొలి సంతకం పట్ల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయం ఆరో అంతస్తులోని తన ఛాంబర్‌లో సీఎం కేసీఆర్ ఆశీనులవ్వగానే కీలక దస్త్రంపై కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై కేసీఆర్ మొదటి సంతకం చేసి, ఆ ఉద్యోగుల్లో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం భద్రాచలం జూనియర్ కాలేజీలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం లెక్చరర్స్ అందరికీ స్వీట్ తినిపించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రంధాలయ ఛైర్మన్ మామిడి పుల్లారావు పాల్గొన్నారు.

# దళిత బంధు అవినీతిపై నిరసన ప్రదర్శన

మునగాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

దళిత బంధు అవినీతిపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బంధు పథకానికి సంబంధించి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు రూ. 2 – 3 లక్షలు లంచం తీసుకున్నట్లుగా నా దగ్గర చిట్టా ఉందని మాట్లాడారని, చిట్టాను ముఖ్యమంత్రి కెసిఆర్ బహిర్గతం చేయాలని, అటువంటి వారిని బిఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయాలన్నారు. దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం నుండి రాష్ట్ర గవర్నర్ తెప్పించుకోవాలని, ఎమ్మెల్యేలు అవినీతి చేశారని ఆ చిట్టా తన వద్ద ఉందని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఈ కేసును సుమోటోగా హైకోర్టు తీసుకోవాలని



వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, ఎంఎస్‌సి మండల కోఆర్డినేటర్ లంజపల్లి శ్రీను మాదిగ, పాతకొట్ల నాగరాజు మాదిగ, లంజపల్లి నాగరాజు, మాతంగి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ఎమ్మెల్యేలపై కేసులు పెట్టాలి

కోదాడ టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

దళితబంధు పథకంలో లబ్ధిదారుల నుండి డబ్బు తీసుకుని అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలకు శిక్షలు పడేలా సీఎం కెసిఆర్ చర్యలు తీసుకోవాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ దళితబంధు పథకం లబ్దిదారుల నుండి స్వంత పార్టీ ఎమ్మెల్యేలే కొందరు రూ.2-3 లక్షలు లంచం తీసుకున్నట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని, వారికి రాబోయే ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఇవ్వనని బహిరంగంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. దళితబంధు పథకంలో లబ్ధిదారులకు ఇచ్చింది బిఆర్ఎస్ పార్టీ స్వంత డబ్బు కాదని, అది రాష్ట్ర ఆస్తి, ప్రజల సొత్తు అని తెలిపారు. అటువంటప్పుడు ఎమ్మెల్యేల అవినీతి వ్యవహారం తన పార్టీ స్వంత వ్యవహారంగా చూడడం కెసిఆర్‌కు తగదని చెప్పారు. ప్రజా సొత్తును దిగమింగిన అవినీతిపరులను శిక్షించే అధికారం న్యాయస్థానాలకే ఉందన్నారు. అవినీతికి పాల్పడిన వారి చిట్టా తన వద్ద ఉన్నదని, వారికి టిక్కెట్లు ఇవ్వనని ఎమ్మెల్యేలను బెదిరించడం కన్నా ఆ సమాచారాన్ని అవినీతి నిరోధకశాఖ అధికారులకు అందజేసి కేసులు నమోదు చేయించి న్యాయస్థానంలో శిక్షలు పడేలా ఒక ప్రజాప్రతినిధిగా, ప్రభుత్వ అధినేతగా కెసిఆర్ బాధ్యత వహించాలని కోరారు. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బయటపెట్టి వారికి శిక్షలు పడేలా తక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో కెసిఆర్ మాటలను ప్రజలెవరూ నమ్మరని తెలిపారు.

## ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

అనంతగిరి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు హాజరై ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గద్దె రఘు, కొల్లు సుబ్బారావు, గద్దె మురళి, గంటా సురేందర్, పగిడి లక్ష్మిల సహకారంతో నిర్వహించిన ఉత్సవాలలో పలువురు మాట్లాడుతూ ఎన్‌టి రామారావు తెలుగు జాతి గౌరవాన్ని నిలబెట్టిన మహానుభావుడు అని, అతి తక్కువ కాలంలో రాజకీయాల్లో తనదైన ముద్రను వేసుకున్న మహానుభావుడు అని, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్‌టిఆర్‌దన్నారు. అనంతరం పులిహోర, పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె వెంకటయ్య, పగిడి రామారావు, గద్దె వెంకటేశ్వరరావు, గంటా సత్యనారాయణ, గద్దె మురళి, గద్దె మధు, నేరళ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**చలివేంద్రం ప్రారంభం:**

మాజీ సర్పంచ్ గద్దె రామారావు జ్ఞాపకార్థం కుమారుడు గద్దె రఘు సహాయంతో గ్రామపంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గద్దె రఘును పలువురు అభినందించారు.

## మానసిక వికలాంగ కేంద్రంలో అల్పాహారం పంపిణీ

కోదాడ రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



కోదాడ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో చల్లా లక్ష్మీనర్సయ్య కుమార్తె అనూష జన్మదినం సందర్భంగా ఆదివారం స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో పిల్లలకు అల్పాహారం, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగా కోటేశ్వరరావు, చల్లా లక్ష్మీనర్సయ్య, కొత్త శ్రీకాంత్, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వాసవి కన్యకాపరమేశ్వరి జన్మదినోత్సవం

కోదాడ రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా పట్టణంలోని కోదండరామాలయంలో ఉన్న అమ్మవారి ఆలయం నందు వేడుకలను వేద పండితులు వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుండి పంచా మృతాభిషేకాలు, తీరొక్క పూలతో పుష్పాలంకరణ, లలితా సహస్ర నామం, సాయంత్రం వేళలో పవళింపు సేవ వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు నాగుబండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ



మధుసూదన్, యర్ర భారతమ్మ, యర్రా శ్రీనివాసరావు, చంద్రశేఖర్, నాగభూషణం, యర్ర వశిష్ట, నాగుబండి హైమావతి, నందగోపాల్, పైడిమర్రి నారాయణరావు, నీలా సత్యనారాయణ, పందిరి సత్యనారాయణ, పైడిమర్రి వెంకటనారాయణ, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి ప్రసాద్, రంగా కోటి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరత్న విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోదాడ టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని అతిథి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం శ్రీరత్న విద్యానికేతన్ పూర్వ యాజమాన్యం అమరారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ పార సీతయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట కలవడం చాలా ఆనందదాయకమన్నారు. విద్యార్థులందరూ మున్ముందు రోజుల్లో సుఖశాంతులతో వర్ధిల్లుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మరల ఈ రోజు అందరం ఒకే చోట ఉండి పూర్వం జరిగిన జ్ఞాపకాలను, స్మృతులను గుర్తు తెచ్చుకోవడం వాటి గురించి



మాట్లాడుకోవడం చాలా సంతోషకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగరాజు, గోపి, శ్రీదేవి, ఉమాదేవి, పద్మజ, వెంకటమ్మ, బండ్ల దాను, కొమ్ము వెంకటేష్, మల్లీశ్వరి, కుదుముల సైదులు, పందిపోటు వెంకటేష్, ఉపేందర్, కోటేశ్వరి, వసంత, అమూల్య, రేణుక, గాయత్రి, పాపారావు, కామాల రవి, పందిపోటు రమేష్, ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

మునగాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధన మహోత్సవ వేడుకలు ఆదివారం పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాత్రు సంఘం మండల అధ్యక్షుడు బంగారపు శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాశి నాగార్జునచారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనాలకోట నాగమణి, వెలది వెంకటప్పచారి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నడిగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

స్థానిక కొల్లు పాపయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1968వ సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 53 సంవత్సరాల తరువాత బాల్యమిత్రులు ఒకచోట కలిసి ఆత్మీయంగా పలకరించుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువు షేక్ వెంకటేశ్వర్లు దంపతులను ఈ సందర్భంగా సన్మానించారు. గురువుల ప్రోత్సాహం, చక్కటి విద్యాబోధనతోనే ఉన్నత స్థాయికి ఎదిగామని, జీవితంలో రాణించామని పూర్వ విద్యార్థులు అన్నారు. పూర్వ విద్యార్థి రాంబాబు పాఠశాలకు రూ. 50 వేలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రసాద్, నాగేశ్వరరావు, రాంబాయి, సీతమ్మ, వెంకటేశ్వర్లు, జితేంద్రబాబు, శ్రీనివాస్, మౌలానా, జానిమియా, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదంలో గడ్డి మోపులు దగ్ధం

*నడిగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో 100 గడ్డిమోపులు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన కత్తి నరేష్ పొలం వద్ద నుండి ట్రాక్టర్‌లో గడ్డి మోపులు తీసుకువస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి గడ్డి మోపులు దగ్ధమైనట్లు భాదితుడు తెలిపారు. మంటలు వ్యాపించడంతో పక్కనే ఉన్న మామిడి తోటకు అంటుకోవడంతో నాలుగు మామిడి చెట్లు దగ్ధమయ్యాయి. కోదాడ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన గ్రామానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎల్లయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

అకాల వర్షాలకు, ఈదురుగాలులకు వరి, మొక్కజొన్న పంటలతో పాటు మామిడి తోటలు దెబ్బతిన్నందున ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని మండల టిడిపి అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు కోరారు. మార్చి నెలలో అకాల వర్షాలకు వరి పైర్లు దెబ్బతినగా రైతులు నష్టపోతే నేటికీ పరిహారం ఇవ్వలేదన్నారు. ఏప్రిల్‌లో కూడా అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయినందున వరికి ఎకరానికి రూ. 10 వేలు, మామిడి తోటలకు ఎకరానికి రూ. 20 వేలు నష్టపరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇస్తుందే తప్ప అమలు చేయడంలో జాప్యం చేస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

## మన్ కీ బాత్ కార్యమ్రాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

*మునగాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం చేపట్టిన మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని మండల బిజెపి అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్ మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో తన స్వగృహంలో కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలతో కలిసి వీక్షించారు. మోదీ ప్రసంగం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడికి నివాళులు

*నడిగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు రాంపల్లి చక్రం సంస్మరణ సభ ఆదివారం గ్రామంలో నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముల్కలపల్లి రాములు, పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంతో క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక ం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటరెడ్డి, వీరాంజనేయులు, సైదులు, రాంపల్లి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఎంఈవో సైదులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

*నాగారం 30 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఆదివారం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండు శ్రీను, గుండెపల్లి అంజయ్య, మానుక సైదులు, నక్క సోమనర్సయ్య, యాట ఉప్పలయ్య, సాయిని కృష్ణయ్య, బండారు సోమయ్య, బండారు శ్రీను, దాసరి పురుషోత్తం, వెలుగు సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ : ఐఎఫ్‌టియు

*నకిరేకల్, ఏప్రిల్30, ప్రభాతవార్త:*




భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని స్టేడియం వద్ద 137వ మేడే పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటి శంకర్, ఏఐకెయంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ ఎన్నో త్యాగాల చేసి సాధించిన కార్మికు హక్కులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అప్పగించి కార్మికులను కట్టుబానిసలుగా చేసింద న్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో పోరాడాలన్నారు. మేడే కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మోటార్ కార్మికుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అలాగే కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు కొరకు ఉద్యమించాలని పిలుపునివ్వడం జరిగింది. దేశంలో మోడీ ప్రభుత్వం దేశభక్తి ముసుగులో దేశ సహజ వనరులను, సంపదను కార్పొరేట్‌కు ధారాదత్తం చేశాడని అన్నారు. ప్రజలపై పన్నుల భారం మోపి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికుల హక్కులకై 137వ మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. మేడే కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ అన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు జెర్రిపోతుల వెంకన్న, మహేష్, నాగరాజు, మంగమ్మ, పార్వతమ్మ, కేతమ్మ, కవిత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలి

*తుంగతుర్తి 30 ప్రభాతవార్త*



గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ జీవో విడుదల చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి మూడో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము నియామకమైన నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికి నేటికి ప్రభుత్వం తమ సర్వీసును క్రమబద్ధీకరించకపోవడం అన్యాయమని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబెషన్ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు మహిళ పంచాయతీ కార్యదర్శుల మెటర్నిటి కాలాన్ని పొడిగించాలని అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్ కల్పించాలని ప్రస్తుతం ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ వారి సర్వీస్ కాలాన్ని పరిగణించాలని కోరారు. మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జగదీష్, రమేష్, కృష్ణ, శ్రీధర్, శ్రీకాంత్, భీమారెడ్డి, నజీర్, దత్తు, వెంకటలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

*నూతనకల్ 30 ప్రభాతవార్త*



ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంజీవరెడ్డి నిర్వాహకులకు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని గుండ్ల సింగారం ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రా న్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షం కారణంగా మొలకెత్తుతున్న ధాన్యాన్ని వేగతరం చేయాలని సూచించారు. నిర్వహకులు గోనే సంచుల, లారీల సప్లై మిల్లర్ల ధాన్యం దిగుమతి ఆలస్యం దిగుమతి వంటి సమస్యలను తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీరుద్దీన్, కొనుగోలు నిర్వాహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమం

*నకిరేకల్, ఏప్రిల్30, ప్రభాతవార్త:*

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ (నకిరేకల్) అక్షర ఫౌండేషన్ (సూర్యాపేట) సంయుక్తంగా ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇరు సంస్థల ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్థులు జాయిన్ అవ్వోచ్చని తెలిపారు. తేది 02.05.2023 నుండి తేది 03.05.2023 వరకు నెల రోజులు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ ఉంటుందని మ్యాథ్స్ ఓరియంటేషన్, స్పోకేన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, కరాటే, డ్యాన్స్, మ్యూజిక్, కంప్యూటర్, ధ్యానం, యోగ, వ్యక్తిత్వ వికాస తరగతులు అనుభవం కలిగిన అధ్యాపకులచే ఆన్‌లైన్ ద్వారా నేర్పిస్తామని అన్నారు. వివరాలకు సెల్: 9299552066, 9705717176 చరవాణిలో సంప్రదించాలని కోరారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

*తిరుమలగిరి 30 ప్రభాతవార్త*



ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలశాఖ భవనానికి తిరుమలగిరి మండల కేంద్రంలో ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ సంఘ భవనం సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇండోర్ గేమ్స్ ఆడుకోవడానికి మానసిక ఉల్లాసానికి పెన్షనర్లకు ఉనయోగపడుతుందని తెలిపారు. సంఘ భవన నిర్మాణం కోసం ప్లాట్‌ను కొనుగోలు చేసి భూమి పూజ చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు సుదర్శన్, జిల్లా కోశాధికారి హామీద్‌ఖాన్, అసిసోయేట్ ప్రెసిడెంట్ రవిందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరి పద్మారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, లక్ష్మీకాంతరెడ్డి, తిరుమలగిరి ప్రధాన కార్యదర్శి బన్వరి నర్సయ్య, కోశాధికారి సత్యనారాయణ, రాములు, విటల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వంగాల నర్సయ్య, అనసూయమ్మ, క్రిష్ణమచారి, ఉపేందర్‌రావు, రామచంద్రయ్య, కృష్ణమూర్తి, దామోదరచారి తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు అవినీతిపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ధర్నా

*తిరుమలగిరి 30 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన నాయకులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాట్లాడుతూ దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తమ దగ్గర ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో మాట్లాడడం జరిగిందని అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బహిర్గతం చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ముఖ్యమంత్రి మాటలను సుమోటోగా తీసుకోని విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కడెం లింగయ్య, కందుకూరి శ్రీను, నాయకులు అబ్బాస్, శ్రీనివాస్, ప్రశాంత్, మోష, వంశీ, రోహిత్, నరేష్, రామచంద్రు, రాకేష్, అనుదీప్, వెంకట్, సోమన్న, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నాబార్డు వారి ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్

అనంతగిరి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



నాబార్డు నల్లగొండ క్లస్టర్ కార్యాలయం ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సమాఖ్య కార్యాలయం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాబార్డు జిల్లా అధికారి ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ నాబార్డు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బ్యాంకర్లు స్వయం సహాయక బృందాల బ్యాంకు లింకేజి పథకాలు, పీఎంఈజీపీ, ముద్ర, సామాజిక భద్రతా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, జడ్పీటీసి ఉమ, ఎంపిటిసి, జిల్లా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పున:ప్రతిష్ట పూజలు

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 30 ప్రభాతవార్త



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో బొడ్రాయి పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో దేశ గురువు బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ్మ, బొబ్బలి అంజయ్య, యానాల శ్రీనివాస్ రెడ్డి, కుందూరు సత్యనారాయణ రెడ్డి, గుణుకుల సంజీవరెడ్డి, జంగలి అనిత మల్లికార్జున్ , బొబ్బలి వెంకన్న, కుందూరు ప్రవీణ్,జంగలి వెంకన్న, ఊదరి అంజయ్య, ఎలుక లింగయ్య,శివ, గుండబోని శివ, మేడబోయిన శ్రీకాంత్, వంగూరి లింగయ్య తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి శ్రేణులు


మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్‌కీ బాత్ 100వ కార్యక్రమాన్ని మిర్యాలగూడ పట్టణం రామచంద్రాగూడెం శక్తి కేంద్రంలో నిర్వహించడం జరిగింది. చల్లమల్ల సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ పాలక్ బిజెపి నాయకురాలు సినీనటి కవిత దశరథరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బంగారుగడ్డ రామచంద్రగూడెం ప్రాంతాలకు చెందిన బిజెపి శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేలళనం

నిడమనూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:



నిడమనూరు జిల్లా పరిషత్ హై స్కూల్ 1989-90 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అదివారం ఒకే చోట కలుసుకొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఒకరినొకరు పరిచయం చేసుకొని , కోలాటాలు, వాయుధ్య కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా బ్యాచ్‌లో చనిపోయిన వారికి నివాలులర్పించి మౌనం పాటించారు. కార్యక్రమంలో మాజీ హెడ్ మాస్టర్ యుగేందర్‌రెడ్డి, కుబేరుడు, నర్సింహ, సీతయ్య, గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి, వెంగల్‌రెడ్డి, పాండు, రంగయ్య, శోభ, గౌరీ, మంగమ్మ, సుమీత, రమణ, అంజనేయులు, జంగిలి శ్రీను, ఎటుకూరి శ్రీను, పాండు, రంగయ్య, వెంకన్న, భాస్కర్, షహీద్ తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ళ ప్రాయంలో అపూర్వ కలయిక

### ఘనంగా ఎల్ఎఫ్‌డబ్ల్యూడబ్ల్యూ విద్యార్థుల సంబరాలు

నల్లగొండ టౌన్ ప్రభాతవార్త



50 ఏళ్ళ ప్రాయంలో చిన్నతనంలో తనతోపాటు విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ ఒకే వేదికపై కలవడం ఎంతో మధురాను భూతిని కలిగించింది. ఆదివారం పట్టణం లోని ఐ ఎం ఏ హాల్లో నల్గొండ లిటిల్ ఫ్లవర్ విజ్ఞాన మందిర్ (ఎల్ఎఫ్‌విఎమ్) 1975 నుండి 1981 వరకు చదువుకున్న ఎలిమెంటరీ స్కూల్ బ్యాచ్ అ"పూర్వ" విద్యార్థులు 42 ఏళ్ళ తర్వాత తిరిగి కలుసుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళణం ఘనంగా నిర్వహించారు. స్నేహితులంతా కలుసుకున్న వేళ ఉద్విగ్నతతో కూడిన ఉత్తేజకరమైన మధుర క్షణాలు ఆవిష్కృతం అయ్యాయి. పూర్వ విద్యార్థుల కలయిక ద్వారా తీపి జ్ఞాపకాలను నెమరవేసుకోవడమే కాదు.. తాము చదువుకున్న నల్గొండ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను శ్రీకారం చేట్టారు. "ఎల్ఎఫ్‌విఎమ్ రీయునియన్ బ్యాచ్" విద్యార్థులు. నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో 450 మంది రోఉలకు ఆహారం పంపిణీ చేశారు. మదర్ థెరిస్సా చికిత్స కేంద్రం వద్ద సుమారు 60 మంది మానసిక రోగులకు సహాయం, శిశుగృహలో పాలపొడి, న్యాప్‌కిన్‌ల పంపిణీ చేశారు. మరణించిన తమ సహచర బ్యాచ్ మేట్ కూతురును ఇంటర్మీడియట్ చదివించే బాధ్యతను తీసుకుని రెండు లక్షల రూపాయల ఫండ్‌ను తయారుచేసి గౌతమీ జూనియర్ కాలేజీకి అందజేశారు. అవమ్యాయిని చదివించే విషయంలో గౌతమి జూనియర్ కాలేజ్ యాజ మాన్యం అందించిన సహకారానికి రీయునియన్ బృందం ధన్యవాదాలు తెలిపారు. ఆత్మీయ సమ్మేళ ణానికి ముందు తమతో పాటు చదువుకున్న చిన్ననాటి మిత్రులు చనిపోయిన 11 మంద స్నేహితులకు సంతాపం తెలిపి , మౌనం పాటించారు. పదేళ్ళ వయసులో చేసిన చిలిపి చేష్టలు, తుంటరి పనులు గుర్తు చేసుకున్నారు. పాటలు, డాన్సులతో కేరింతలు కొట్టారు. ఈ సమ్మేళణంలో బ్యాచ్‌మేట్ డా॥అనిత రాణి కన్వీనర్‌గా సారధ్యం వ్యవహరించారు. ఒణుక లలిత గౌతం, గోలి ప్రసాద్ రాజు, సుబుర్ అలీ, విజయ్, యూసుఫ్ అలీ, కుల్దీప్ సింగ్, నరేందర్ , సుధ, శ్రీధర్, అరుణ, కరుణ, మాధవి, రమ, మహేందర్ ముసుకు తదితరులు ఉన్నారు.

# జనసంద్రంగా 19వరోజు హాత్‌సే హాత్ జోడో యాత్ర

మిర్యాలగూడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్న హాత్‌సే హాత్ జోడో యాత్ర 19వరోజు గోగువారిగూడెం నుంచి ప్రారంభించి ఐలాపురం, కుంటకింది తండా, కొరియాతండా మీదుగా మైసమ్మ కుంటతండా, సీడ్ ఫార్మ్‌తండా, ట్యాంక్ తండా, బాగ్యాతండా, రాఘంవరపు తండా, గోప సముద్రం తండాకు చేరుకోవడం జరిగింది. జోడోయాత్ర జనసంద్రంగా సాగింది. ఈ సందర్భంగా తండా ప్రజలను ఉద్దేశించి బిఎల్ఆర్ మాట్లాడుతూ గిరిజనతండాలలో ప్రజల స్థితి గతులు అధ్వానంగా ఉండటానికి, ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్లక్ష్యం పాలనే కారణమని పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు, మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గిరిజన బంధు, చదువుకున్న యువతీయువకులకు ఉద్యోగాలు అందించావా అని ప్రశ్నించారు. గిరిజన ఆడబిడ్డలతో, నాకు జన్మజన్మల అనుబంధం ఉన్నట్టుగా అనిపిస్తుందని అందుకేవారిని మా ఇంటి ఆడబిడ్డలా గౌరవిస్తానన్నారు. గత దశాబ్ధకాలంగా సమాజ సేవ చేస్తున్న బిఎల్ఆర్ బ్రదర్స్, రాజకీయాలలో నిస్వార్థంగా సేవచేసే ప్రయత్నం చేస్తున్నా మన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం మా సంపాదనలో ఆఖరి రూపాయి వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బెదిరింపులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో కృషిచేసి మిర్యాలగూడలో కాంగ్రెస్ జెండాను ఎగరేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేంధర్ రెడ్డి, తమ్ముడబోయిన అర్జున్, వెంకటేశ్; అనిల్, ఎంపిటిసి ధర్మనాయక్; శంకర్ రెడ్డి, సూర్యనాయక్, వెంకన్న నాయక్, కోటి యాదవ్, హరిబాబూ, బలరాం నాయక్, శ్రీను నాయక్, మహేష్ నాయక్, రాజాలు, భాస్కర్, షస్సేన్, హర్యానాయక్; బాలూ, రావి, బాలాజి, చిరంజీవి, రమేష్, రాజా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మాడ్గులపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త



మాడ్గులపల్లి మండలం అగామోత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1995-96 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు అలనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు బాల్యంనాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ప్రస్తుతం తాము చేస్తున్న ఉద్యోగ, వ్యాపార, కుటుంబ విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పదిరి యాదగిరి, మధు, పిట్టల శ్రీను, సురేందర్, శేఖర్, నాగమణి, ఇందిర, స్వప్న, సునీత, సువర్ణ, విజయలక్ష్మి, సనిమా, ఫారహత్ భాను, సైదిరెడ్డితోపాటు పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానానికి విరాళము

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 30 ప్రభాతవార్త



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో నిత్యం నిర్వహించే అన్నదాన కార్య క్రమానికి తమ పెళ్ళిరోజు సందర్భంగా నల్లగొండ వాస్తవ్యులు కట్ల తిరుమలి అనసూర్య(విశ్రాంత ఉపాధ్యాయులు) దంపతులు ఆదివారం రూ.5000 విరాళం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నర్సి రెడ్డి, శివ, మాజి ధర్మకర్త రాధారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచు యాదయ్య

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



రాష్ట్ర నూతన సచివాలయ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా నూతన సచివాలయంలో సిఎం కేసిఆర్‌ను సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాద్యక్షులు, అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ ఆదివారం సిఎం కేసిఆర్‌ను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మూడో రోజుకు చేరిన పంచాయతీ కార్యదర్శుల దీక్షలు..

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

నారాయణపురం మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్య దర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె విజయవంతంగా ఆదివారం 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్యదర్శుల దీక్షలకు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ప్రతినిధి బాల్యం వెంకటాచలపతి పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొబిషన్ పీరియడ్‌ను పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూలర్ చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలపై సిఎం కేసిఆర్ వెంటనే సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల జిల్లా గౌరవ అధ్యక్షులు బోయిన వెంటకేశం, కె.అమరేందర్, సిహెచ్.మమత, సుభాష్,




పాండు, జ్యోతిర్మయి, లక్ష్మీ, సతీష్, శ్రీనివాస్, గంగారం, శ్రీశైలం, సువర్ణ, సంతోష, పర్వీన్, వినయ్, చంద్రశేఖర్‌రెడ్డి, ఊశయ్య, శ్రీనివాస్, దశరథ, మహబూబ్ తదితరులున్నారు.

## కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు

బీబీనగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మత్స్యకారుల సంక్షేమానికి సుమారు రూ.22 లక్షలతో కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా, వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని సర్పంచు బొర్ర సంతోష రమేష్ తెలిపారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు నాశబోయిన శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగదారి శంకరయ్య, వార్డు సభ్యులు రంగోళ్ల మంజుల, జంగయ్య, సుమన్, రొంపి ఆనంద్ తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అర్వపల్లి 30 ప్రభాతవార్త



అర్వపల్లిలోని విజ్ఞాన ఉన్నత పాఠశాల 1998-99 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అదే బ్యాచ్‌కు చెందిన జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని అర్వపల్లిలోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన (గురువులను) ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి షీల్డ్‌లు బహు కరించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ పలకరింపుతో ప్రాంగణం పులక రించింది. చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మాజి, దబ్బెటి యాదగిరి, దారం నాగరాజు, ముత్తయ్య, సతీష్‌రెడ్డి, రమేష్, అంజయ్య, భాష, రాంప్రసాద్, పూర్వ విద్యార్థులు దావుల వీరప్రసాద్ యాదవ్, రామలింగయ్య, రవి, కిరణ్, వీర చారి, బిక్కు, లక్ష్మయ్య, యాదగిరి, నవీన్, పరమేష్, రమేష్, మధుకర్, విద్యార్థి నీలు రేఖ, హేమలత, కవిత, ఇందిరా, ధనలక్ష్మి, కరుణశ్రీ తది తరులు పాల్గొన్నారు.

## రాగవాపురంలో మాన్‌కీ బాత్‌ను వీక్షించిన గూడూరు

బీబీనగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో ఆదివారం శక్తి కేంద్రం మాన్ కి బాత్ కార్యక్రమ ఇంచార్జీ, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా బీబీనగర్ మండల బిజెపి అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుయు పక్కీరు రాజేందర్‌రెడ్డి, సర్పంచు రత్నకృష్ణ, ఉప సర్పంచు అంబటి చంద్రయ్య, శక్తి కేంద్ర ఇంచార్జీ బూజ సంతోష్, ఆంజనేయులు, వార్డు సభ్యులు మల్లేశం, రమేష్, భాస్కర్‌రెడ్డి, పాండు, కుమార్, వెంకటస్వామి, మహేష్, పురుషోత్తం, వెంకటేష్, మహేష్, సంజీవ, వెంకటేశం, అజయ్ తదితరులున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవ వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని మల్లన్న స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా ఆదివారం నిర్వహించారు. ఉదయం ఆలయ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలను సమరిపంచారు. అనంతరం ఎదుర్కోలు కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోత్సవాల మధ్య, ఒగ్గు కళాకారుల వాయిద్యాలతో స్వామి వారి కల్యాణ వేడుకలను కడు కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో యాదవ కులస్తులు, ప్రజలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో గొర్రెల కాపరి మృతి

అర్వపల్లి 30 ప్రభాతవార్త



పిడుగుపాటుతో గొరెల కాపరి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అడివెంల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వడకాల సైదులు(35) బ్రతుకు దెరువు కోసం అడివెంల గ్రామానికి వలస వచ్చి గొర్రెల కాపరిగా జీతం ఉండి జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం గొర్రెలను మేపుతుండగా ప్రమాదవశాత్తు పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

## బిపిఎల్ పక్ గెలుచుకున్న సన్ రైసర్

బీబీనగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



బీబీనగర్ పట్టణంలో యువకులందరు సంఘటితమై ఏర్పాటు చేసిన బిపిఎల్ 14 టీంలతో గత రెండు వారాలుగా కొనసాగుతున్న క్రికెట్ మ్యాచ్‌లు నేడు సన్ రైసర్,స్ట్రైకర్స్ ఫైనల్ మ్యాచ్‌తో ముగిసింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మొదటగా బ్యాటింగ్ చేసిన స్ట్రైకర్స్ 83 పరుగులు చేయగా, 84 పరుగుల లక్ష్య సాధనతో బ్యాటింగ్‌కు దిగిన సన్ రైసర్ జట్టు 12 ఓవర్లల్లోనే లక్ష్య సాధన చేసి బిపిఎల్ కప్‌ను గెలుచుకుంది. గెలుపొందిన టీంకు బిపిఎల్ కప్‌ను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు యువకుల మధ్య ఐక్యతను పెంపొందించి, భవిష్యత్తులో ఎదగడానికి ప్రణాళికల రూపకల్పనలో ఏ విధంగా నడుచుకోవాలో నేర్పిస్తుందన్నారు. గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించి గెలుపు కోసం పాటుపడాలన్నారు.

## ప్రధాని మోడీ మాన్‌కీ బాత్ వీక్షించిన శక్తి కేంద్రాల నాయకులు

చౌటుప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని 11వ వార్డులో బిజెపి శకిత కేంద్ర బూత్ పరిధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్‌కీ బాత్ ప్రసంగం వందో ఎపిసోడ్ కార్యక్రమాన్ని బిజెపి కార్యకర్తలతో కలిసి కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు వీక్షించారు. ఈ కార్య క్రమంలో బూత్ నెం.30,32,33,39ల పరిధిలోని శక్తి కేంద్రాల ఇంచార్జీలు, కార్యకర్తలు గోశిక బావనారుషి, గోశిక ధనుంజయ్య, గోశిక భిక్షపతి, వనం ధనుంజయ్య, నోముల రఘునాధ్, జిల్లా నారాయణ, పోలోజు వెంకటాచారి, గోశిక మురలి, గోశిక నరహరి, బడుగు ప్రభాకర్, బడుగు అంజయ్య, చంద్రయ్య, పోలోజు నరసింహాచారి, పేరెపల్లి లింగస్వామి తదితరులున్నారు. అదే విధంగా లింగోజిగూడెంలో ప్రధాని మాన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకరయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు వీక్షించారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు


చౌటుప్పల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వాసవీ కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సోమవరపు సత్తయ్య, కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, మంచికంటి భాస్కర్‌గుప్తా, కాంశెట్టి చంద్రశేఖర్, పాలగుడు వెంకటేశం, దాచెపల్లి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, తడకమల్ల శ్రీనివాస్, కటికం ప్రశాంత్, ఉప్పల కేదార్, మంచికంటి భిక్షమయ్య, నాంపల్లి రమేష్ తదితరులున్నారు.

## ఆకాల వర్షం..తడిసిన ధాన్యం

శాలిగౌరారం 30 ప్రభాతవార్త



మండలంలో ఆదివారం ఉరుముల మెరుపులతో మోస్తారు నుంచి అతి భారీ వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. మండలంలో ఏర్పాటు చేసిన ఐకెపి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పడిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. మండలంలో భారీ వర్షానికి చెట్లు కూలిపోయాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## బాల సాహితీవేత్తగా బుచ్చిరెడ్డి

చండూరు,30ఏప్రిల్, ప్రభావార్త:



చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడినడ బుచ్చిరెడ్డికి బాల సాహితీవేత్తగా గుర్తింపు లభించింది.ప్రపంచ తెలుగుబాల సాహితీవేత్తల పరిచయాలతో కూడిన బాల సాహితి శిల్పులు సంకలన గ్రంథంలో బుచ్చిరెడ్డికి చోటు లభించినట్లు గ్రంథకర్త పైడిమర్రి రామకృష్ణ తెలిపారు. బాలసాహిత్యానికి బుచ్చిరెడ్డి చేస్తున్న కృషి నల్లగొండ జిల్లా నుంచి ఎన్నికైనట్లు తెలిపారు.గత 15సంవత్సరాలుగా 300లకు పైగా కథలు,గేయాలు, కవితలు రాశారు.గతంలో సంటి అనిల్ కుమార్ బాలసాహిత్య పురస్కారం, ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలల కథలకు కన్వీనర్‌గా వ్యవహించారు.బాలల కోసం బాల సభలు, బాల కవి సమ్మేళనాలు నిర్వహించడమేకాకుండా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసే విధంగా కథలు రాయించి ప్రోత్సహిస్తున్నారు.అదేవిధంగా జబిలి బాలల మాస పత్రికకు సంపాదకమండలి సభ్యుడిగా పనిచేశారు. బాల సాహితీవేత్తగా గుర్తింపు పొందడం పట్ల కవులు,రచయితలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## శంకర్‌కు అంబేద్కర్ జయంతి పురస్కారం

చండూరు,30ఏప్రిల్, ప్రభావార్త:

దిశ గ్రామీణాభివృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో హైద్రాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కారాన్ని తెలంగాణ ఉద్యమకారుడు ,రచయిత , చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ల శంకర్ అందుకున్నారు. దిశగ్రామీణాభివృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఫౌండర్ ,చైర్మన్ డాక్టర్ గొల్లపోయిన అంబేద్కర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలందించిన 50మందికి ఎంపిక చేసిఈ పురస్కారాలు అందించడం జరిగింది.ఇందులోభాగంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తితో చేసిన వివిధ సేవా కార్యక్రమాలకు గాను నాగిళ్ల శంకర్ ఈ పురస్కారానికి ఎంపికయ్యారని అంబేద్కర్ తెలిపారు.

## పలుశుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



చింతపల్లి,30ఏప్రిల్, ప్రభావార్త:

చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆదివారం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగోని మహేందర్‌గౌడ్ వివాహం వేడుకలకు ఆయన హాజరయ్యారు. అదేవిధంగా మండలంలోని కిష్టారాయినపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి లావణ్య దంపతులు నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ చింతపల్లి మండల జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి,చింతపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్‌నాయక్,గ్రామశాఖ అధ్యక్షులు నూకల భూషణ్, బిఆర్ఎస్ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్, బాలగోని శ్రీను, ఎటెల్లి జంగయ్య, మోర శ్రీశైలం, ఎటెల్లి శివ,బిఆర్ఎస్ నాయకులు రమావత్ మాంత్యానాయక్, అంగోతు రవినాయక్, డాక్టర్ మల్లయ్య,దాసరి వెంకటయ్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో 2003-2004వ సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏరా ్పటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను గు ర్తు చేసుకుంటూ ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో సంతోషంగా జరుపుకున్నారు. అనంతరం వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు కొత్త శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామచంద్రరావు, సైదులు, రాజేంద్రప్రసాద్, ధర్మభిక్షం, వీరబాబు, అనంతరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో యరగాని సమత, గోపి, లక్ష్మి, రమ్య, నవీన్, రమేష్, రమణ, ఈశ్వరి, సునీత, స్నహిన, సంతోషి, శ్వేత, సైదారాణి, రాజేశ్వరి, ఉమా, నవ్య, రవీందర్‌రెడ్డి, విజయ్, నాగేశ్వరరావు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## మన్‌కిబాత్ వీక్షించిన బిజెపి నాయకులు



చింతపల్లి,30ఏప్రిల్, ప్రభావార్త:

మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో బూత్‌నెంబర్ 34 అధ్యక్షులు మోర వెంకటరమణ అధ్యక్షతన మన్‌కిబాత్ కార్యక్రమానిన ఎలక్ట్రానిక్ స్క్రీన్ ఏర్పాటు చేసి వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు హాజరైమాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడి మన్‌కి బాత్ కార్యక్రమం వంద ఎపిసోడ్‌లు పూర్తి చేసుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయిలో బీద ప్రజలకు ఏవిధంగా కొనసాగుతున్నాయని తెలుసుకునే వేదికే ఈ మన్‌కిబాత్ కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమం 100 ఎపిసోడ్‌ల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, మండలప్రధాన కార్యదర్శి బొడునడ మహేష్ గౌడ్, వెన్నం శేఖర్, కుందేళ్ల చెన్నయ్, బూత్ అధ్యక్షులు రాపర్తి సతీష్, జక్కుల రమేష్, సోమరాజు ప్రదీప్‌కుమార్, కంచుకట్ల వినోద్, తదితర బూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కబేళాలకు తరలిస్తున్న పశువుల పట్టివేత



చింతపల్లి,30ఏప్రిల్, ప్రభావార్త:

అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న గోవుల 2వాహనాలను చింతపల్లి మండలం బజరంగ్‌దళ్,విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం కొండమల్లేపల్లి సంతనుండి హైద్రాబాద్‌కు అశోక్ లేలాండ్ వాహనాలలో 8ఆవులు, 6కోడెదూడలను ఒకదానిపై ఒకటివేసి హింసిస్తూ కబేళాలకు తరలిస్తుండగా పట్టుకుని పోలీసులకు అప్పగించినట్టు బజరంగ్ దళ్ నాయకులు సోమరాజ్ ప్రదీప్‌కుమార్, గజ్జ అభినవ్ గౌడ్, కంచుకట్ల వినోద్, శివ శ్రీనాథ్‌లు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ కుకడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, మోర వెంకటరమణ,గొడుగు శ్రీను, బొడ్డు మహేష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు పిల్లి వెంకన్న, ఉప్పల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త

పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు,మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని రామాపురంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిందని, ఈ హక్కులపై అవగాహన కలిగి ఉన్నపుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కుల వ్యవస్థ లేకుండా ప్రజలందరు సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలన్నారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, ఆర్‌పి సావిత్రి, సైదులు, కుమారస్వామి, లక్ష్మయ్య, చంద్రయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

## మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి: కృష్ణ



పెన్‌పహాడ్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నేటి నుండి 7 వరకు వాడవాడలా మేడేని ఘనంగా నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం దోసపహాడ్ గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మేడే ఏర్పాట్లు పరిశీలించి మాట్లాడారు. 1886వ సంవత్సరంలో 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకంగా 8 గంటల పని దినాలు కావాలని నేడు అమెరికాలో చికాగో నగరంలో యాజమాన్యానికి వ్యతిరేకంగా సమ్మె చేసి రక్తం చిందించి కార్మికులు ఐక్యంగా పోరాడి ప్రాణా త్యాగం చేసి 8 గంటల పని విధానాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. పార్టీకి సంబంధం ఉన్న అన్ని గ్రామాల్లో, ఆవాసాలలో మేడే సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేయాలని కోరారు. మేడే ప్రాధాన్యతను వివరిస్తూ అన్ని, గ్రామాల్లో పార్టీ జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించి కార్మికులను, పార్టీ కార్యకర్తలను మేడేకి సిద్ధం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గుంజా వెంకటేశ్వర్లు, కొండేటి రాములు, బోగరాజు సోమయ్య, కొండేటి అంజయ్య, చెన్ను రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి




పెన్‌పహాడ్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

కార్మికుల దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు కామెల్ల నవీన్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని న్యూ బంజారా హిల్స్ తండాలో ఊకేపీ హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 137 మేడేను వాడవాడల నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీలు, గుగులోతు బాబు, సైదా, రవీందర్, నాగు, హేమ్లా పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి సమాధిదినోత్సవం



చింతపల్లి,30ఏప్రిల్, ప్రభావార్త:

చింతపల్లి మండల పరిధిలో కుర్మేడు గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సమాధిదినోత్సవం పూజా కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు.కార్యక్రమంలో కుర్మేడు గ్రామ సర్పంచ్ రాచకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గుడి వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టిన గుర్రం జగన్నాథం వారి టీంను సన్మానించి అభినందించారు. వారి వెంట చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు అండెకార్‌అశోక్, అండేకార్ వెంకటేష్ , కుర్మేడ్ గ్రామ మాజి సర్పంచ్ నాదిరి రమేష్, చింతపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు చాంద్‌పాషా, రంగాచారి,మల్లాచారి, కృష్ణమాచారి, భజన బృందం,ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

### సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, ఏప్రిల్30, ప్రభాతవార్త: బిఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు సుమారు 100 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తుందన్నదని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా భారీ వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్దతతో పనిచేసి నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపిటిసి చిర్ర చంద్రయ్య,రావుల చిన్న మల్లయ్య, రావుల లింగరాజు, రావుల రాములు, గౌని సర్వయ్య, బయ్య సతీష్, కడెం గణేష్, అర్వ గంగయ్య, బయ్య నరేష్, లింగయ్య, కడెం ఉపేందర్, చిర్ర సతీష్, చిర్ర నరేష్, లింగయ్య, చిమట వెంకన్న యాదవ్, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండేటి సైదిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## గుత్తా సుఖేందర్‌రెడ్డిని విమర్శించడం తగదు

నల్లగొండ టౌన్, ఏప్రిల్30, ప్రభాతవార్త:



దశాబ్దాల కాలంగా మచ్చలేకుండా రాజకీయ రంగంలో రాణిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని విమర్శించడం తగదని కనగల్ జెడ్పిటిసి చిట్ల వెంకటేశం, పలువురు టిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గుత్తా సుఖేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డికి లేదని, ఆయన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డిపై మాట్లాడే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలలో గెలుపోటములు సహజమని గుత్తా సుఖేందర్‌రెడ్డి ఎక్కడ పోటి చేస్తానని ప్రకటించలేదన్నారు.కనీసం నల్లగొండ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా కూడా గెలువని గుమ్మల మోహన్‌రెడ్డి మండల చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత లేదన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసిన వ్యక్తి అని ఆరోపించారు. గుమ్మల మోహన్‌రెడ్డి గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇంట్లో అటెండర్‌గా కాకుండా గేట్ వాచ్‌మెన్‌గా కూడా పనికిరాడని, ఆయనకు ఆ అర్హత లేదని ఘాటుగా స్పందించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునాస వెంకట్, యామ దయాకర్, మండది మధుసూధన్‌రెడ్డి, కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, శ్రీరామదాసు హరికృష్ణ ఉన్నారు.

# ధాన్యం సత్వర ఎగుమతులకు పటిష్టమైన చర్యలు

### : ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి

త్రిపురారం, ఏప్రిల్30, ప్రభాతవార్త: మండలంలోని ఐకెపి, ఫాక్స్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలిం చేందుకు నిర్వాహకులను, స్థానిక అధికారులను, మిల్లర్లను రైతులను లారీ యజమానులను సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి తెలిపారు. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులలో నెలకొన్న ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని వారికి భరోసా కల్పించేందుకు అధికారులతో కలిసి ఆదివారం ఆయా కేంద్రాలను సందర్శించి అక్కడ పరిస్థితులను స్వయంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని మాటూరు, అప్పలమ్మగూడెం, లచ్చతండా, అల్వాలపాడు, బొర్రాయిపాలెం, డొంకతండా తదితర కొనుగోలు కేంద్రాలను ఏపిఎం అశోక్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో సుమారు పదుల సంఖ్యలో లారీల ధాన్యం కాంటావేసి ఎగుమతులకు సిద్ధంగా ఉన్నాయని సరైన సమయానికి లారీలు రాకపోవడంతో సమస్య నెలకొందని వాటి పరిష్కారానికి, సంబంధిత అధికారులతో పాటు, మిల్లర్స్, లారీ గుత్తేదారుతో ఫోన్‌లో మాట్లాడి సమస్యని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సహకారంతో సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని రైతులు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించడంతో పాటు నిర్వాహకులకు సహకరించి ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వారి వెంట సిసిలు, దేవ్ సింగ్, హేమానాయక్, నిర్వాహకులు తదితరులున్నారు.



## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

గుర్రంపోడ్, ఏప్రిల్30, ప్రభాతవార్త: నేడు మే డే సందర్భంగా గుర్రంపోడ్ మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర కార్మిక జెండా ఆవిష్కరణ కార్యక్రమం కలదు. కావున మండలంలో కార్మికులు ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి. ఈ కార్యక్రమానికి కార్మికులు, ఎంపిపి, జెడ్పిటిసి, వైస్ ఎంపిపి, పిఏసిఎస్ చైర్మన్, రైతుబంధు, రైతు సంఘం నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఉద్యమకారులు, యువజన విద్యార్థి, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళా మణులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల జిల్లా నాయకులు,కార్మిక సంఘం నాయకులు సకాలంలో అందరూ హాజరై మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కార్మిక నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు కోరారు.

## సామాన్యుల సేవలు వెలికి తీసేందుకు మోడి మన్ కి బాత్


### జిల్లా వ్యాప్తంగా 100 ఎపిసోడ్ వీక్షించిన ప్రజలు

నల్లగొండ టౌన్, ఏప్రిల్30, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో ఉత్తమంగా రాణిస్తున్న సామాన్య ప్రజల సేవలను వెలికి తీసేందుకే ప్రధాని నరేంద్రమోదీ మన్‌కిబాత్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని బిజెపి నల్లగొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ అన్నారు. ప్రధాని మోదీ మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ సందర్భంగా ఆదివారం నల్లగొండ పట్టణంలో 10 ప్రధాన కూడళ్లలో స్క్రీన్‌ల ద్వారా ప్రజలు వీక్షించే ఏర్పాటు చేశారు. బండారు గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా ప్రధాని నరేంద్రమోదీకి మద్దతు తెలపాలని కోరారు. సామాన్య ప్రజలకు సమాచారం చేరవేసేలా కనుమరుగవుతున్న రేడియోలను తిరిగి తీసుకొచ్చే విధంగా ప్రధాని నరేంద్రమోడి మనకి కార్యక్రమాన్ని రూపొందించి దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారితో నేరుగా మాట్లాడి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నల్లగొండ పట్టణంలోని వివేకానంద నగర్ కాలనీలో నల్లగొండ పట్టణ అధ్యక్షులు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో స్క్రీన్లను ఏర్పాటు చేసి మోడి మన్ కి బాత్ 100వ ఎపిసోడ్‌ను వీక్షించేలా చేశారు. వివిధ కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, ఏప్రిల్30, ప్రభాతవార్త: గుర్రంపోడ్ మండలం తెరాటిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన రామారావు లక్ష్మి (కన్నెబోయిన శ్రీధర్ సరిత కూతురు) మనుమరాలు జస్వానికి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం హైదరాబాద్‌లో ఫంక్షన్ హాల్‌లో జరగగా ఎంపిపిల ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్ రావు, సర్పంచ్ జక్కల భాస్కర్, యువజన అధ్యక్షులు కువ్వ పృధ్వీరాజ్, సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, యువనాయకులు సైదిరెడ్డి, బొమ్ము నగేష్, కట్ట సత్యనారాయణ,జక్కల కిరణ్ కుమార్, పందుల రామలింగం గౌడ్, జానపటి పరమేష్, వలిశెట్టి నర్సింహ్మా, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విఓఏల సమస్యలు పరిష్కరించాలని తిప్పర్తిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి

తిప్పర్తి, ఏప్రిల్30, ప్రభాతవార్త: విఓఏల సమస్యలు పరిష్కరించాలని వెంటనే వారి సమస్యలు పరిష్కరించడం కోసం ప్రభుత్వ చర్యలకు రావాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తిప్పర్తిలో విఓఏల ఆధ్వర్యంలో తిప్పర్తి సెంటర్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ విఓఏలు సమ్మె పద్నాలుగు రోజులవు తున్న ప్రభుత్వం స్పందించడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి విఓఏల యూనియన్‌తో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్ని రంగాల కార్మికులను మద్దతు తీసు కొస్తామని ఈసందర్భంగా తెలిపారు. మేడే సందర్భంగా మే 1తేది తిప్పర్తి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు నుండి తిప్పర్తి సెంటర్ వరకు ర్యాలీ మరియు సభ ఉంటుంది. దీనికి త్రిపురం ఒక్కరంగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మంత్రాల మంగమ్మ, ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత, సైదులు, సువర్ణ, సామ్రాజ్యం,పరుశరాం, మల్ల య్య, పుష్ప, లక్ష్మి, రమణా, నాగమ్మ, విజయ, కాశీంబీ, అశ్విని, సం ధ్య, రేణుకా, అనిత, అన్నపూర్ణ, రమణ, వసుమతి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరుని కళ్యాణం

వలిగొండ ప్రభాతవార్త:

అంగరంగ వైభవంగా నేత్రానంద దాయకంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం యాదాద్రి దేవస్థాన అర్చకులు కారంపూడి లక్ష్మినరసింహ మహోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని వెల్వర్తి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి 10వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఆలయ చైర్మన్ నానమాల ఉప్పలయ్య దపంతులు అంజేయడం జరిగింది. ప్రసాద లడ్డును చెగూరి హరిప్రసాద్ లావణ్య అందించారు. అనంతరం భక్తులకు అన్నదానాన్ని సీలోజు బ్రహ్మాచారి జ్ఞాపకార్ధ అతని కుటుం సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్తయ్య, దర్మకర్తలు సిటోజు వెంకట్‌నారాయణ, బూడిద సుగుణ నర్సింహా, కోడితాల విజయ్, కల్యూరి ఉషసత్తయ్య,



అర్చకులు పోంగులకొండ ఆదిత్య శర్మ, దుర్గామాత కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో భారీ వర్షం .. ఈదురు గాలులు -విద్యుత్ సరఫరా బంద్

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండలం కేంద్రంతో పాటు మండలంలో పలు గ్రామాలలో ఆదివారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలుల తాకిడికి చెట్లు ప్రధాన రోడ్ల వెంబడి చెట్లు నేలకూళాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ ఈదురుగాలులు రావడంతో ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులపై కప్పి ఉంచిన పరదలు, గాల్లో కొట్టుకుపోయాయి. దీంతో ఆరబోయిన ధాన్యం రైతుల కళ్ళముందే తడిసి పోయి వరద నీటిలో కొట్టుకుపోయింది. మండలంలో విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేశారు. ఆందోళనకు గురవుతున్న రైతులు ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు నిబంధనలను పాటించాలి

## చిన్నారులకు ఆసరాగా అలంబన

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 30 ప్రభాతవార్త

రోడ్డు పై వెళ్ళేటప్పుడు భద్రతా నియమాలను పాటించడంవలన మనతో పాటు మనకోసం ఎదురుచూసే కుటుంబ సభ్యులకు కూడా మనం ధైర్యం కలిగించినవ ఆరిమి అవుతామని , అదే విధంగా మద్యం మత్తులో వాహనాలను నడుపరాదని అదనపు డిజిపి శివధర్ రెడ్డి ,ఎస్పీ అపూర్వ రావులు అన్నారు.రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించడంవల్ల





800పైచిలుకు మరణాలు నమోదయ్యాయని వారు అన్నారు.ఆదివారం మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో హైద్రాబాదు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆలంబన కార్యక్రమ ప్రారంభానికి వారు ముఖ్యఅతిధులుగా హాజరయి మాట్లాడారు.ఇటీవలి గ్రామంలో అప్పుబాధతో బలవన్మరణం చెందిన యువరైతు బండారు స్వామి కుమార్తెలకు చదువు మరియు పౌష్టికాహారాన్ని అందజేయడానికి వారు ముందుకు రావడం పట్ల అధికారులు మరియు గ్రామస్థులు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.రోటరీ క్లబ్, రోజరీ చిరటబుల్ ట్రస్ట్ డా॥అమర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలంబన కార్యక్రమంలో ద్వారా తండ్రిని కోల్పోయిన బండారు వాసవి, వైష్ణవి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సత్యనారాయణ పిల్లలు తోట్ల అక్షిత, అద్వత్‌లకు వారి విద్యావసారలకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.40,000 మరియు పౌష్టికాహారం కోసం నెలకు వెయ్యి రూపాల చొప్పున అందజేశారు.కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్‌లు రాజశేఖర్ రెడ్డి, డా॥శంకర్ రెడ్డి, డా॥ఎస్,వి,రామ్ ప్రసాద్,మల్లెల ఉదయ్ కుమార్,ప్రాజెక్టు నిర్వాహకులు జాలా మధుసుధన్ రెడ్డి, రాజేశ్, నరసింహం, సాంబశివరావు, శేఖర్,లక్ష్మీనారాయణ, మధుసుధన్ రావు, గ్రామ సర్పంచ్ బింగి కొండయ్య, శ్రీనివాస్ రెడ్డి, పుచ్చకాయల వెంకట్ రెడ్డి, లబ్దిదారుల కుటుంబ సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మి నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యే క పూజలు నిర్వ హించి కళ్యాణతంతు కార్య క్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని



తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిబ్బందిపై యజమాని దాడి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులోగల చిల్లి రెస్టారెంట్ నిర్వహిస్తున్న యజమాని అరవింద్ అందులో పనిచేసే సిబ్బంది అంగోతు ఆది, అంగోత్ అనిల్‌పై గత రాత్రి చెయ్యి చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. బాధితులు ఆది, అనిల్ తెలిపిన వివరాల ప్రకారం హాలియా పరిధిలోని రంగుండ్ల గ్రామానికి చెందిన అంగోతు ఆది, అంగోతు అనిల్ ఇటీవల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తిచేసుకున్నారు. వేసవి సెలవులు కావడంతో ఈవిద్యార్థులు ఆది, అనిల్ హాలియాలో ఉండే ఓ మధ్యవర్తి ద్వారా కొండమల్లేపల్లి పట్టణంలోని చిల్లీ రెస్టారెంట్‌లో కొద్దిరోజుల క్రితమే పనిలో చేరారు. ఈక్రమంలో శనివారం రాత్రి యజమాని వీరిపై దురుసుగా ప్రవర్తించి కొట్టడం జరిగిందని విద్యార్థులు తెలిపారు. యజమానితోపాటు వంటగదిలో పనిచేసే సంతోష్‌తో కలిసి ఇద్దరు తమకు చితకబాదారని గొంతుకు కింద ఉన్న గోర్లు గీరుకుపోయినట్లు చూపించారు. మైనర్ విద్యార్థులను పనిచేయించుకోవడమే కాకుండా వారిని రాత్రికిరాత్రే ఉన్నఫలంగా హోటల్ నుంచి తొలగించి బయటకు పంపడం జరిగిందని ఆవిద్యార్థులు చెబుతున్నారు. తమపై దురుసుగా ప్రవర్తించిన హోటల్ యజమానిపై చర్యలు తీసుకోవాలని ఆది, అనిల్‌లు ఏడుస్తూ పత్రికల ముఖంగా అభ ్యర్థించారు. ఈవిషయంపై యజమానిని వివరణ అడుగగా ఆది, అనిల్ మొదటి పనిచెపి ్పనా పనిచేయకపోవడంతోపాటు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్నారని దీంతో వారిని మందలించానని యజమాని తెలిపాడు,. మందలిస్తే శరీరంపై గాట్లు ఎందుకు పడ్డాయని అడుగగా మా హోటల్‌లో జరిగిన విషయాలు మీకు ఎందుకు ఇది మీకు చెప్పవలసిన అవసరం లేదని విలేకర్లతో దురుసుగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఈవిషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

# ఎంఎల్ఏ రవీంద్రకుమార్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఎంఎల్ఏ రవీంద్రకుమార్ గురించి మాట్లాడే అర్హత సిరాజ్‌ఖాన్‌కి లేదు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రూ నాయక్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఏ రవీ ంద్రకుమార్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించం అని ఆయన అన్నారు. ఆరోజు దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం పొత్తులో భాగంగా ఎంఎల్ఏ రవీంద్రకుమార్‌ని గెలిపించారు. అది గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. కబ్జాల గురించి, అవినీతి గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని ఆయన తెలిపారు. ఎంఎల్ఏ రవీంద్రకుమార్‌తోనే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. దళితబంధు పథకంలో కమిషన్ తీసుకున్నాడనడం అవాస్తవమని, కావాలంటే లబ్ధిదారులను తెలుసుకోవాలని ఆయన అన్నారు. తప్పుడు ప్రచారం చేసినట్లు హెచ్ఎంటివి వారు కూడా



ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. మచ్చలేని మా నాయకుడు ఎంఎల్ఏని విమర్శిస్తే ఊరుకోమ అని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రమావత్ తులసీరాం, రమేష్, హరికృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీమాత జయంతి వేడుకలను ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సాగర్‌రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశ్శారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరె జనార్ధన్, ధనలక్ష్మీ, కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, కోశాధికారి చందా ధనుంజయ్య, కామిశెట్టి పాండరయ్య, రాచమళ్ల నర్సింహ, బూర్గు కుమార్, తేరటిపల్లి బుచ్చిరాములు, విఠల్, దాచేపల్లి



వెంకటేశ్వర్లు, సోమజగన్, దొడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన పశువులతో విద్యుత్ శక్తి కార్యాలయం ముందు రైతుల ధర్నా

తుంగతుర్తి 30 ప్రభాతవార్త

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రెండు పశువులు చనిపోయిన సంఘటన మద్దిరాల మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు జక్కి శ్రీనివాస్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రం వద్ద రెండు పశువులు మేత మేస్తుండగా పొలంలో లెవెన్ కె.వికి సంబంధించిన విద్యుత్ స్తంభాల వైర్లు లూజుగా ఉండడంతో అట్టి వైర్లు పశువులకు తాకడంతో అవి అక్కడికక్కడే విద్యుత్ షాక్‌కు గురై మరణించాయని తెలిపారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి విద్యుత్ అధికారులకు ఆ విద్యుత్ లైన్ చాలా కిందికి ఉండడం ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్నోసార్లు చెప్పినప్పటికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఈ ప్రమాదం జరిగిందని దీంతో తాను రెండు లక్షలకు పైగా నష్టం జరిగిందని తెలిపాడు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే తన పశువులు చనిపోయాయని తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ మేరకు మృతి చెందిన పశువులను ట్రాక్టర్‌లో తుంగతుర్తి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ఉంచి తనకు నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. తక్షణమే ఆ రైతును ఆదుకోవాలని ఓయూ విద్యార్థి నాయకుడు భాషబోయిన



వేణురాజు పలువురు రైతులు వారికి సంఘీభావంగా నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు వచ్చి నష్టపరిహారం చెల్లించేంత వరకు ధర్నా విరమించే లేదని రైతులు భీష్మించుకోని కూర్చున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకోని విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. ఆదివారం సెలవు రోజు కావడంతో అధికారులు అందుబాటులో లేకపోవడంతో పోలీసులు ఫోన్‌లో సంప్రదిస్తున్నారు.

# మన్‌కి బాత్ ప్రోగ్రాం వీక్షించిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని బూత్ అధ్యక్షుడు ఆకుల భాస్కర్ ఇంట్లో మన్‌కీ బాత్ ప్రోగ్రాంని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ ఆదివారం వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మినారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పెండెం నర్సింహులు, మండల నాయకులు పడాల శ్రీనివాస్(వకీల్), శ్రీను నాయక్, మహిళ మండల అధ్యక్షులు గోనె స్వరూప, శత్రు నాయక్, బీజేవైఎం నాయకులు కోట విజయ్, బూత్ అధ్యక్షులు తరుణి శ్రీహరి, లచ్చిరం నాయక్, బోయిని కృష్ణ,



చింటు, ఆకుల రమలీల, విజయ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవం

భువనగిరి ప్రభాతవార్త:

శ్రీ విరాట్ వీర పోతులూరి బ్రహ్మేంద్ర స్వామి గోవిందామాంబల కళ్యాణ మహోత్సవం రంగ రంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కనుల పండుగగా ఘనంగా జరిగింది. భువనగిరి పట్టణంలోని నల్లగొండ చౌరస్తాలో వెలసిన శ్రీ బ్రహ్మంగారి ఆలయంలో కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాలొని స్వామివారి అమ్మవార్ల కళ్యాణాన్ని వీకించి తరించారు. స్వర్ణకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యకుడు కొండపర్తి బాలా చారి స్వామివారి కళ్యాణంలో పాల్గొని మాట్లాడుతూ.. కలియుగ దైవమైన బ్రహ్మంగారు కాలజ్ఞానం ద్వారా భవిష్యత్తులో జరిగే సంఘటన్నిటిని ముందే తెలియజేసిన విధంగా జరిగాయని జరుగుతున్నాయని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలన్నింటిని బ్రహ్మంగారు ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చెప్పారని వివరించారు. శ్రీమన్నారాయణడైన విష్ణుమూర్తి బ్రహ్మంగారి అవతారంలో కలియుగములకు విచ్చేసి భవిష్యత్తు సమాజాన్ని



తెలియజేశారని అన్నారు. బ్రహ్మంగారి ఆశీస్సులతో అందరూ బాగుండాలి అని ఆయన ఆకాంకించారు. ఆలయ పూజారి దుద్దెడ బ్రహ్మచారి కళ్యాణాన్ని జరపగా కమిటీ సభ్యులు దేవరకొండ నరసింహచారి, విశ్వరూప చారి, కొల్లూరు సతీష్, పటన స్వర్ణకార సంఘం అధ్యకులు ఇటికాల దేవేంద్రచారి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి తదితరులు పాలొన్నారు.

## శ్రీ వేంకటగిరి లక్ష్మీ నరసింహస్వామి కమాన్‌ను ప్రారంభించిన సర్పంచ్ కల్లూరి

తుర్కపల్లి ప్రభాతవార్త:



వెంకటాపూర్ గ్రామంలో శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి అనుసంధానంగా నిర్మించిన కమాన్‌ను ఆదివారం సర్పచ్ కూల్లురి ప్రభాకర్‌రెడ్డి, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కర్త దాడి రవీందర్‌రెడ్డి, ఆర్ ఆర్ డెవలపర్స్ యజమాన్యం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ స్వాగత తోరణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం శివాలయ స్వాగతం తోరణానికి భూమి పూజను సర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి చేశారు. గ్రామంలో ప్రసిద్ధి చెందిన శివాలయం కలదని, శివాలయానికి రోడ్డుపై స్వాగత తోరణం ఏర్పాటు చేయడానికి గ్రామానికి చెందిన కుంభం కృష్ణారెడ్డి, సుశీలమమ జ్ఞాపకార్థం వారి కుమారులు కుంభం పాపిరెడ్డి, కుంభం వేణుగోపాల్‌రెడ్డి, కుంభం జలేందర్‌రెడ్డిలు స్వాగత తోరణం నిర్మించడం చాలా సంతోషంగా ఉందని, గ్రామంలో ఇలాంటి పనులను చేయడం హర్షనీయమని అన్నారు. ఉప సర్పంచ్ దేశపాండే లక్ష్మి, వార్డు సభుప్యలు, గ్రామస్తులు రాళ్ల బండి సుగ్రీవచారి, గురు శ్రీశైలం, జాగిల్లపురం సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే పోస్టర్ ఆవిష్కరణ

అర్వపల్లి 30 ప్రభాతవార్త



భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆదివారం మేడే కార్యక్రమాల పోస్టర్‌ను ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు పోలేబోయిన లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగో అమరవీరుల త్యాగాల మార్గంలో దేశంలో కార్మిక వర్గం పోరాడి అనేక చట్టబద్ద హక్కులను సాధించుకుందన్నారు. వీటిని మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని కార్మికుల చట్టబద్ద హక్కులను కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెడుతుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధనాలపై మేడే కార్యమాలు జరపాలని పేర్కొన్నారు. ఆటో, మోటర్, హమాలీ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పోలేబోయిన మధుకర్, వల్లాల కోటి, నోముల సైదులు, చెనగాని యాగనందం, సైదుల నర్సయ్య, దాసరి నర్సయ్య, మధుసుదన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులను ఆహ్వానించిన సర్పంచ్ నగేష్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూరు(ఎం) గ్రామపంచాయతీ కార్యాలయంలో మే 3వ తేదీ నుండి మే 7వ తేదీ వరకు నిర్వహించనున్న బొడ్రాయి, గ్రామ దేవతల నూతన విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవంకు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్యని ఆదివారంఆత్మకూరు సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ఆహ్వానించారు. సర్పంచ్‌తో పాటు జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, నాయకులు ఎర్ర విఠల్ రెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు, దొంతరబోయిన భాస్కర్, బొంత అజంయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో సేవ్ వాటర్ ర్యాలీ

ముథోల్, ప్రభాతవార్త :



బాసర ట్రిపుల్ ఐటీలో మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సేవ్ వాటర్ అనే నినాదంతో ఆదివారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని యూనివర్సిటి డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ జెండా ఊపీ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు నీటి యొక్క ప్రాథమిక ఉపయోగం గురించి వివరించారు. వీటిని వృదా చేయకుండా పొదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

గుండాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవి మాత చిత్రపటానికి పూల దండలు వేసి వాసవి మాత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బజ్జూరి నాగరాజు, తాటి శెట్టి ప్రభాకర్‌లు మాట్లాడుతూ.. మా కులదైవమైన వాసవి మాత వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని, ముందు తరాలకు తెలియజేయడానికే ఉత్సవ నిర్వహిస్తున్నామని అన్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని మండల కేంద్రంలో వాసవి మాత ట్రస్ట్ ఏర్పాటు చేసి భవనం నిర్మించడానికి కుల సంఘ సభ్యులు ఒకే తాటిపై నిలబడి కుల ఐక్యత చాటుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లడైరెక్టర్ ఇమ్మడి దశరథ, బుక్క కృష్ణమూర్తి, గట్టు సత్యనారాయణ, శ్యామ్ శెట్టి శ్రీనివాస్, సతీష్, బోనగిరి మల్లేశం, కొత్త రమేష్, సంతోష్, తాడిశెట్టి లింగమూర్తి, బజ్జూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎఫ్‌పీవో రైతు అవగాహన సమావేశాలు

వలిగొండ, ప్రభాతవార్త :



గత మూడు రోజులుగా వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో నాబార్డు వారి సౌజన్యంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల బృందం డా.మధుబాబు, డా.రవీంద్రనాయక్, డా.మంగళ్‌దీప్, డా.చైతన్య, డా.శైలజ, నాబార్డ్ ఏజీఎం వినయ్‌కుమార్, స్థానిక వ్యవసాయాధికారిణి అంజనీదేవిల ఆధ్వర్యంలో వలిగొండ రైతు ఉత్పత్తి దారుల కం.వి. సభ్యుల పత్తి, కూరగాయల సాగుపై, భూసార పరీక్షలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులు చాలా ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వలిగొండ రైతు ఉత్పత్తిదారుల కం.లి సంఘమును వ్యవసాయ విశ్వవిద్యాలయం దత్తత తీసుకుని ఈ సంవత్సరం అంతా క్షేత్ర నిర్వహణలో శిక్షణ ఇవ్వనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీవో కమిటీ సభ్యులు ఎం.బాలశౌరీ, ఎం.డీ. డైరెక్టర్లు బీ.రాములు, వీ.యాదయ్య, రామకృష్ణ, పీ.నర్సింహ్మా, వీ.లక్ష్మణ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దమాషా ప్రకారం కులగణన చేయాలి ..తన్నీరు రాంప్రభు

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



జనగణనలో కులగణన సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని కోటమర్తి గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల, బీసీ నాయకులతో వివిధ కుల సంఘ నాయకులతో కులగణన సాధన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రసాద్ మాట్లాడుతూ .. జనాభా లెక్కల్లో కులాల వారీగా లెక్కలు సేకరించడం వల్ల బీసీలోని కులాల విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగంలో వెనుకబలో ఉండడం జరుగుతుందని, రిజర్వేషన్లు శాతం 50కు పెంచాలని అన్నారు. దేశంలో ప్రతి దానికి లెక్కలు ఉన్నాయి కానీ, ప్రతి సామాజిక వర్గానికి లెక్కలు ఉన్నాయి కానీ, బీసీలోని కులాలకు మాత్రం లెక్కలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలలోని కులాలకు లెక్కలు ఉంటే రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వాలకు ఉన్నది అడగనిది అమ్మయినా అన్నం పెట్టదు అన్నట్లుగా జనాభా లెక్కల్లో కులాల వారీగా లెక్కించాలని బీసీలోని అన్ని కులాలు, ఉద్యమించి మనకు రావాల్సిన వాటా దక్కించుకొని అన్ని రంగాల్లో ముందుకు పోదామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలోని కులాల మీద ప్రేమ ఉంటే సొంతంగా రాష్ట్రంలో కూడా కులగణన చేయాలని అన్నారు. జనగణనలో కులగణన కోసం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జనగణనలో కులగణన సాధన కోసం అన్ని కులాలు కూడా కలిసి మెలిసి కలిసి వచ్చి జనగణనలో కులగణన చేసే విధంగా ఐక్యఉద్యమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటమర్తి సర్పంచ్ చిప్పలపల్లి బాలయ్య, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘ నాయకులు పాశం సత్యనారాయణ, గూడ శ్రీనివాస్, సోమయ్య, ముద్రబోయిన లచ్చయ్య, కళాశ్రీ ప్రవీణ్, చిత్తలూరి కృష్ణమూర్తిగౌడ్, చింత ఎల్లయ్య, శీల లింగయ్య, ఎం.డీ.షకీల్, తాళ్ళపల్లి లింగయ్యగౌడ్, వంగరి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి


మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి సోమయ్య మాట్లాడుతూ వాసవి మాత కృపా కటాక్షలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వాసవి మాత ఔన్నత్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి బుక్క విశ్వనాథం, ప్రతినిధులు గౌరు చంద్రశేఖర్, అనంతుల వెంకటేశ్వర్లు, గౌరు ప్రకాష్, గుజ్జ ఆంజనేయులు, శామిశెట్టి ఉపేందర్, మాశెట్టి వెంకన్న, మురారిశెట్టి శ్రీధర్, పందిరి వెంకన్న, దామెర సురేష్, మురారిశెట్టి అనిల్, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాన్ కీ బాత్‌ను వీక్షించిన నాగార్జునరెడ్డి

మోత్కూర్, ప్రభాతవార్త :



నరేంద్రమోడీ మాన్ కీ బాద్ కార్యక్రమం 100వ ఎపిసోడ్ మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో కొండం నాగార్జునరెడ్డి స్వగృహంలో వీక్షించారు. ఇప్పటి వరకు వరుసగా 100 ఎపిసోడ్లు నిర్వహించడం ప్రపంచ చరిత్రలో గిన్నీస్ రికార్డుగా దీని అభివర్ణించవచ్చునని పేర్కొన్నారు. మచ్చలేని ప్రధాని ఆయన తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన కార్యక్రమాలు యావత్ భారతదేశ ప్రజలంతా తిరిగి నరేంద్రమోడీని ప్రధాని చేయాలని కోరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ కొనతం నాగార్జునరెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, దొంతి నరసింహారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు, మారాటి అంజయ్య, టంగుటూరి వెంకన్న, చేకూరి మల్లేష్, కందుకూరి ప్రకాష్, మురారిశెట్టి అనిల్ పాల్గొన్నారు.

## పీర్ల కొట్టం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం పీర్ల కొట్టం నిర్మాణానికి సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఇస్తారి, అల్వాల లక్ష్మయ్య, రాళ్ల బండి సుగ్రీవ చారి, నరసింహ, బాలకృష్ణ, బాలరాజు, భాస్కర్, శీలం పోశయ్య, పోశెట్టి అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని సేవలో ఇల్లంబర్తి ఐఏఎస్



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్ ఆఫీసర్ ఇల్లంబర్తి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఇల్లంబర్తి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు ప్రసాదాన్ని అందజేశారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

### -మండల కార్మిక శాఖ అధ్యక్షులు సట్టు విజయ్

రాజాపేట ప్రభాతవార్త:



బిఆర్ఎస్ కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సోమవారం రాజాపేటలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు సట్టు విజయ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఉదయం 9 గంటలకు మండల, గ్రామ అధ్యక్షులు అధ్వర్యంలో మండల కేంద్రంలో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు, హమాలి యూనియన్ కార్మికులు, ఆశా వర్కర్లు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మండలంలో, గ్రామంలో అన్ని అనుబంధ కమిటీ అధ్యక్షులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష, మండల ప్రధాన కార్యదర్శి సామల రమేష్, గ్రామ కార్మిక శాఖ అధ్యక్షులు ఎర్ర గోకుల చంద్రయ్య, నిమ్మ ఇస్తారి, నీల మల్లేష్ పాల్గొన్నారు.

# రఘునాధపురంలో ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో ఆదివారం కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సంఘ భవనంలో శ్రీ వాసవి అమ్మవారి చిత్రపటం వద్ద గ్రామంలోని ఆర్యవైశ్య మహిళలు పూజల్లో పాల్గొన్నారు. అష్టోత్తరం, కుంకుమార్చనలు, విశేష పూజలు నిర్వహించారు. మంగళహారతులతో అమ్మవారిని కొలుస్తూ ప్రత్యేకంగా పాటలు పాడారు. వెంట తెచ్చిన నైవేద్యాలను సమర్పించారు. నారికేల సమర్పణ చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తి పాటలు, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి అమ్మవారి ఆశీస్సులు తమ



కుటుంబాలపై, గ్రామస్తులపై, గ్రామంపై మెండుగా ఉండాలని ఈ సందర్భంగా మహిళలు కోరుకున్నారు.

# ఘనంగా దుర్గమ్మ జాతర

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బేగంపేట, జాల గ్రామాలలో దుర్గమ్మ జాతర సందర్భంగా శని, ఆదివారాలు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఆదివరాం సామూహిక వనభోజనాలు చేయగా, ఆప్తులు, బంధువులు, ఇతర ప్రాంతాలలో వివిధ కారణాల వల్ల నివసిస్తున్న వారు, నాయకులు, స్నేహితులు పాల్గొన్నారు. అంతకు ముందు రోజు రాత్రి సామూహికంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామదేవతలకు డప్పు చప్పులతో నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు. బేగంపేటలో సర్పంచ్ పంబ కరుణాకర్, ఎంపీటీసీ ల్యాగల శ్రీలత, మాజీ జెడ్పిటిసి జిల్ల బిక్షపతి, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్, ఎడ్ల ఇంద్రారెడ్డి, సింగిరెడ్డి నరేందర్‌రెడ్డి, బైర పాండు, మూల



బాలనర్సయ్య, పెద్దోళ్ళ రమేష్, నీల బిక్షపతి, బలిజ రాజీరు, సింగిరెడ్డి యాదగిరి రెడ్డి, జాల గ్రామంలో సర్పంచ్ గుంటి మధుసూధన్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, మర్దర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్‌రెడ్డి, వార్డు సభ్యులు, అన్ని పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు, అన్ని కుల సంఘాల వారు, కుల పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రఘునాధపురం ఎస్సీ కాలనీలో నీటి సమస్య పరిష్కారం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత కొంతకాలంగా నెలకొన్న నీటి సమస్య పరిష్కారం చేశారు. గ్రామంలో గత కొన్ని నెలల నుండి గ్రౌండ్ లెవల్‌లో నీరు సంవృద్ధిగా లేకపోవడంతో ఎస్సీ కాలనీలోని ప్రజలు నీటి సమస్యను ఎదుర్కోవడం జరుగుతుందని, ప్రత్యామ్నయంగా పిశికే వారి ఇంటి వద్ద ఉన్న బోరు నుండి నీటిని సరఫరా చేసేందుకు గ్రామపంచాయతీ కొత్త పైపులను వేసి నీటి సమస్యకు పరిష్కరించారు. ఉపసర్పంచ్ పెల్ల ప్రవీణ్ గౌడ్, వార్డు మెంబర్స్ బత్తెం సిద్దిరాములు, కలకుంట్ల కరుణాకర్, వాటర్ మెన్ కరుణాకర్, నీటి ట్యాంకును పరిశీలించారు. క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం నీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయవలసినదిగా సిబ్బందిని ఆదేశించారు. ఈ సమస్య పరిష్కారంతో కాలనీవాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంతోషం వ్యక్తం చేశారు.

# మానవత్వం చాటుకున్న జనహృదయ నేత

**నార్కట్‌పల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

మండలంలో పార్టీని నమ్ముకున్న వారికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పి అదేవిధంగా అండగా ఉంటున్న జనహృదయ నేత భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోమారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని చౌడంపల్లి గ్రామంలో 6వ వార్డు సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు చెరుకుపల్లి ఎల్లమ్మ కుమారుడు రవి అనారోగ్యంతో అకాల మృతి చెందగా కోమటిరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య రవి కుటుంబానికి ఆయన తరపున తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆయన పంపిన పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా వారితో ఫోన్లో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రవి మతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆర్థిక సహాయాన్ని



అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ దామర ఉదయ్ కుమార్, మాజి సర్పంచ్ చంద్రయ్య, దూడల సైదులు, చంద్రయ్య, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బక్కయ్య, శాంతి కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీమాత జయంతి ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



ఆర్యవైశ్యుల కులదైవం, శాంతి, ప్రేమ సహనం వంటి గుణాలతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని మార్గదర్శనం చేసిన వాసవీ మాత జయంతి ఉత్సవాలను ఆదివారం మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవీ భవన్‌లో అమ్మవారి విగ్రహానికి పంచామృతాభిషేకములు, సుగంధద్రవ్య, కనక పుష్పాభిషేకములు చేసి అమ్మవారి ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు ఇచ్చి భజనలు, జీవిత చరిత్ర పారాయణములు చేసి అమ్మవారి పట్ల తమ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమాలలో మండల, పట్టణ ఆర్యవైశ్యమహాసభ నాయకులు, వాసవీ, వనితా క్లబ్ సభ్యులు, మండల పట్టణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బిల్లకంటి శ్రీకాంత్, కర్నాటి రమాదేవి, రంగ రామలింగయ్య, మంచికంటి సంతోష్, దోసపాటి విష్ణుమూర్తి, బండారు శ్రీనివాసులు, దోసపాటి వేణు , రఘు, ఇడుకుళ్ళ సంపత్, కర్నాటి శ్రీనివాస్, బిల్లకంటి గీత, అంజలి దుర్గ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# మన్‌కి బాత్ విన్న బిజెపి నేతలు

**దేవరకొండ,30ఎప్రిల్, ప్రభావార్త:**



భారత ప్రధాని నరేంద్రమోడి 100వ ఎపిసోడ్ మన్‌కి బాత్ కార్యకమ్రాన్ని ఆదివారం బిజెపి నాయకులు పట్టణంలోని ఆకశవాణి దూరదర్శన్ కేంద్రం ఎఫ్‌ఎం ద్వారా విన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కేతావత్ లాలునాయక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మన్‌కిబాత్ కార్యక్రమం 100ఎపిసోడ్‌లు పూర్తి చేసుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. మారుమూల గ్రామాలలో కూడా ఎఫ్‌ఎం ద్వారా మన్‌కిబాత్ ప్రోగ్రాం ప్రజలు వినే విదంగా ఆకాశవాణి రేడియో ఎఫ్‌ఎం ద్వారా కల్పించినందుకు మోడికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ప్రభుత్వ పథకాలు అట్టడుగు స్థాయి పేదలకు ఏవిదంగా అందుతున్నాయనే విషయాన్ని స్వయంగా ప్రధాని తెలుసుకునే వేదికే ఈ కార్యక్రమం అని ,మన్‌కి బాత్ 100 ఎపిసోడ్ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యకమ్రంలో పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, ప్రధాన కార్యదర్శి జల్ద బాస్కర్ ,ఉపాధ్యక్షులు ఎర్ర భిక్షపతి, కేతావత్ లక్ష్మి, కేతావత్ సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ మాత జయంతి ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

ఆర్యవైశ్యుల కులదైవం శ్రీశ్రీ వాసవ మాత జయంతి ఉత్సవాలను చెర్వుగట్టు శ్రీశ్రీ అన్నపూర్ణవాసవీ ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం లో ట్రస్ట్ అధ్యక్షులు రంగ సీతయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజి



అధ్యక్షులు రంగ నర్సయ్య, కార్యదర్శ సభ్యుల వాస నగేశ్, బండారు యాదగిరి, రంగ శ్రవణ్ కుమార్, వాస శ్రీనివాస్, రంగా ధనంజయ, రంగ రాజశేఖర్, వెంపటి సుధాకర్, వైశ్య కులస్థులు, భక్తులు తదితరు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రేగట్టె

**నార్కట్‌పల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



తెలంగాణ నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా తన కార్యాలయంలో నూతనంగా ప్రవేశించిన రైతులకు సంబంధించిన ఫైల్‌పై సంతకం చేసిన సందర్భంగా ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి. పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కంట్రోలర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ట్రాఫిక్ కంట్రోలర్ శ్యామ్ సుందర్ ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తూ అన్ని ప్లాట్‌ఫామ్‌లలో ఉన్న ప్రయాణీకులు ఎక్కడికి వెళ్లాలో కనుక్కొంటు ఉన్నారు. అదే సమయంలో భైంసా ప్లాట్‌ఫామ్ వద్ద ప్రయాణీకుల కొరకు వేసిన కుర్చీలో ఎవరో ఫోన్‌పెట్టి వెళ్లిపోయారు. ఒక గంట తర్వాత ఆ ఫోన్‌కు ఫోన్ వచ్చింది. సార్ మా ఫోన్ పోయిందని, మీ ఫోన్ మాకు దొరికింది మేము నిర్మల్ బస్టాండ్ నుంచి మాట్లాడుతున్నాము వచ్చి మీ ఫోన్‌ను తీసుకువెళ్లండి అని శ్యామ్‌సుందర్ సదరు ప్రయాణీకురాలు యామినితో అన్నారు. భైంసా నుంచి అదే బస్సులో వచ్చి అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్ చేతుల మీదుగా ఫోన్ తీసుకున్నారు. ఆర్టీసీవారిని సదరు ప్రయాణీకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఐ 2 జి.ఎస్ నారాయణ, ఆన్ డ్యూటీ కంట్రోలర్ శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## బాసర అమ్మవారిని సన్నిధిలో ముధోల్ సీఐ పూజలు

**ముధోల్, ప్రభాతవార్త :**



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని ఆదివారం రోజు ముధోల్ సీఐ వీనోద్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో చండీహోమం నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు సీఐ దంపతులను శాలువతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఇందులో ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్‌పూజారి, ఇతర వేద పండితులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నూతన సచివాలయ ప్రారంభోత్సవం వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## జర్నలిస్టుపై దాడిచేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి

**ఖానాపూర్, ప్రభాతవార్త :**

ఖానాపూర్ పట్టణంలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న రాసమల్ల భాస్కర్‌పై దాడిచేసిన ఇక్బాల్‌పూర్ అధికార పార్టీ సర్పంచ్ అయిన గుగ్లావత్ లక్ష్మణ్‌పై చర్యలు తీసుకోవాలని, బీఆర్‌ఎస్ పార్టీ నుంచి తొలగించాలని గిరిజన శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణావత్ సిద్ధార్థ నాయక్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజాన్ని నిర్భయంగా రాసే విలేకరుల పైన దాడిచేసిన వారిని శిక్షించి వెంటనే విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

## తుల్జా అంబా భవానిని దర్శించుకున్న బంజారా సంఘం నాయకులు

**దేవరకొండ,30ఎప్రిల్, ప్రభావార్త:**



రానున్న ఎన్నికల్లో దేవరకొండ ఖిల్లాపై మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలని మహారాష్ట్రాలో కొలువుదీరిన తుల్జా అంబా భవానిమాతను శనివారం దర్శించుకున్న బంజారా సంఘం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. దేవేందర్ నాయక్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించాలని మాతను వేడుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని గిరిజనులందరిని ఏకతాటిపై నడిపించడానికి కావాల్సిన ప్రణాళికలపై చర్చించుకున్నారు. కార్యక్రమంలో దేవరకొండ బంజారా సంఘం ప్రముఖులు, బావోజిలు, ప్రజా ప్రతినిధులు,యువజన నాయకులు ఉన్నారు.

## బ్రహ్మంగారి అనుగ్రహం పొందాలి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



బ్రహ్మంగారి స్వామి అనుగ్రహం పొందాలని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం కొండమల్లేపల్లిలో బ్రహ్మంగారి స్వామి దేవాలయంలో ఎంఎల్ఎ రవీంద్రకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్, సర్పంచ్ గంధం సురేష్, రమావత్ తులసీరామ్, వస్కుల కాశయ్య, రమావత్ బీమ్ సింగ్, జాగృబావోజి, సైదిరెడ్డి కోడిదాల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోలాట విజేతలకు బహుమతుల ప్రదానం

**మఠంపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



శుభవార్త చర్చి తిరునాళ్ల సందర్భంగా మండలకేంద్రంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కోలాట పోటీలు ముగిసాయి. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 40 కోలాటబృందాలు పాల్గొనగా మిర్యాలగూడకు చెందిన ఆంజనేయ మహిళ కోలాట బృందం మొదటి స్థానంలో నిలిచి రూ. 40 వేలు, వైఎస్ఆర్ మహిళ కోలాట బృందం, చెన్నాయిపాలెం, మాచవరం బృందాలు రెండవ స్థానంలో నిలిచి రూ.35 వేలు, గరిడేపల్లి మహిళ కోలాట బృందం 3వ స్థానంలో నిలిచి రూ.30వేలు, వాడపల్లి కోలాట బృందం4వ స్థానంలో నిలిచి రూ.25 వేలు, వేపలసింగారం కోలాటబృందం 5వ స్థానంలో నిలిచి రూ.20 వేలు, పొనుగోడు కోలాట బృందం 6వ స్థానంలో నిలిచి రూ.15 వేలు, శ్రీరామాంజనేయ కోలాట బృందం పెదవీడు 7వ స్థాన ంలో నిలిచి రూ.10 వేలు నగదు బహుమతులను అందుకున్నారు. చర్చి ఫాదర్ మార్టిన్ పసల విజేతలకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదూరి కిశోర్‌రెడ్డి, శుభోదయ యువజన సంఘం అధ్యక్షుడు జయభారత్‌రెడ్డి, జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్‌లు పాల్గొన్నారు.

## భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 100వ మన్‌కీబాత్

**కేతేపల్లి, ఏప్రిల్30, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 100వ మన్‌కీబాత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముక్య అతిధిగా బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, జిల్లా కార్యవర్గ సభ్యులు జటంగి రామచంద్రయ్య, మాజీ మండల అద్యక్షులు తాడోజు నర్సింహ్మ చారి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ...రుచికరమైన వంటకాలతో పాటు పసందైన రుచుల కోసం మల్లేపల్లి మండి ఫ్యామిలీ రెస్టారెంట్‌ను సందర్శించాలని ఆయన కోరారు. యువత స్వయంశక్తితో ఎదగాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్, ఉపసర్పంచ్ గంధం సురేష్, రమావత్ తులసీరామ్, వస్కుల కాశ్య, రమావత్ బీమ్‌సింగ్; శ్రవణ్, హన్మంత్ షాయి, జాగృబావోజి, సైదిరెడ్డి కోడిదాల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**చిట్యాల రూరల్, ఏప్రిల్30, ప్రభాతవార్త:**



సుమారు రెండు దశాబ్దాల తర్వాత వారంతా తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చిట్యాల మండల నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 2004 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు భోదించిన గురువులను శాలువా, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. దూర ప్రాంతాలలో ఉన్న, ఉన్నత స్థానాలకు ఎదిగిన వారంతా ఒకే వేదికపై రెండు దశబ్దాల తరువాత కలుసుకున్నారు. పరస్పరం ప్రస్తుత హోదాను, యోగక్షేమ సమాచారాన్ని తెలుపుకుంటూ గురువులు, స్నేహితులతో ముచ్చటించుకున్నారు. బాల్యస్నేహితుల కలయికతో ఆనందం వ్యక్తం చేశారు. స్వీయ చిత్రాలు తీసుకొని ఆటపాటలతో రోజంగా సందడిగా గడిపారు. పూర్వ విద్యార్థులంతా కలిసి పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం రూ. 18వేలతో కొనుగోలు చేసిన జీరాక్స్ యంత్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్, రాజు, ప్రదీప్, శ్రీను, రమేష్, మహేష్, లావణ్య, రాజేశ్వరి, అనురాధ, సరిత, విమలతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కోమటిరెడ్డి

**చిట్యాల, ఏప్రిల్30, ప్రభాతవార్త:**



చిట్యాల పట్టణ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెంలోని కాలనీలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి ఆదివారం పర్యటించారు. స్థానిక రైతులతో మాట్లాడి డ్రైనేజీ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంజూరు చేసిన నిధులతో త్వరలోనే డ్రైనేజీ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మెండె సైదులు, పొన్నం లక్ష్మయ్య, బొబ్బలి భిక్షంరెడ్డి, కన్నెబోయిన శ్రీశైలం, రుద్రవరం యాదయ్య, జగిని భిక్షంరెడ్డి, విఠల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, కృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

# కాసిపేట మండలంలో 13వ రోజు కొనసాగుతున్న ప్రజా పోరు యాత్ర

**-ప్రజా పోరు యాత్ర ప్రారంభించిన కలవేణ శంకర్, వాసిరెడ్డి సీతారామయ్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త




ప్రజాపోరు యాత్రకు బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ నేతృత్వంలో 13వ రోజు కొనసాగుతుంది. వీరితో పాటు ప్రజాపోరు యాత్ర దళసభ్యులు దాగం మల్లేష్, దాడి గట్టయ్య, జాడి పోశం, దుర్గం సుధాకర్ వీరి ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్, ఎస్.సి.డబ్ల్యూ.యూ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఐ చేస్తున్న ప్రజాపోరు యాత్రను ప్రజలు ఆదరించాలని కోరారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న, సింగరేణి ప్రవైటికరణ చేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి, బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోదావరి నీరు అందించాలి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి, అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, మేకల దాసు, జొగుల మల్లయ్య, జిల్లా ఆకర్యవర్గ సభ్యులు మామిడాల రాజేశం, లింగం రవి, మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు, పార్టీ ప్రజాసంఘాల నాయకులు, ప్రజానాట్య మండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 330వ ఆరాధనా మహోత్సవం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహేంద్ర స్వామి 330వ ఆరాధన మహోత్సవాన్ని మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మం అభిషేకం, పూజ కార్యక్రమాన్ని కస్తూరి స్వప్న-శ్రీకాంత్, కస్తూరి మీనా-శ్రీనాథ్ దంపతుల చేతుల మీదుగా ఆలయ అర్చకులు భీమోజు కుశకుమార్ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు కస్తూరి నరసింహా చారి, ముత్తోజు రాజు, కటుకోజ్వల వేణు, వలబోజు రాజయ్య, గొల్లపెల్లి బ్రహ్మచారి, కొండపాక శ్రీనివాస్, కస్తూరి మల్లాచారి, నర్సింగోజు చంద్రమౌళి, అబ్బోజు నాగరాజు కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం

**-మాజీ ఎమ్మెల్సీ, ఎఐసిసి సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

**-అంబలి పంపిణీ కేంద్రాలు ప్రారంభం**

నస్పూర్, ప్రభాతవార్త

రాజకీయాలకు అతీతంగా కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్సీ,ఏఐసిసి సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ స్పష్టం చేశారు. ఆదివారం కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్



ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజల వేసవి తాపం తీర్చేందుకు మంచిర్యాల ఐబి చౌరస్తా, ఆర్టీసి బస్టాండ్ ముందు నస్పూర్ పట్టణంలో సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద అంబలి పంపిణి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణి కేంద్రాలలో అంబలితో పాటు ఇంట్లో తయారు చేసిన మామిడి కాయ పచ్చడి పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. వేసవిలో అంబలి తాగడం వల్ల ఎంతో ఉపశమనం కలుగుతుందని వారు తెలిపారు. నిరంతరం ప్రజలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తునే ఉంటామని, పబ్లిసిటి కోసం మాత్రం పరితపించమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఘనంగా ప్రపంచ నృత్య దినోత్సవ వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ప్రపంచ నృత్య దినోత్సవం వేడుకలు డాన్స్ మాస్టర్ సునార్కర్ రాంబాబు ఆధ్వర్యంలో మందమర్రి మార్కెట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుర్గం రాజేష్ అకాడమి గౌరవ సలహాదారులు, దుర్గం పోషం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మందమర్రి మార్కెట్ వ్యాపారుస్తుల సంఘం తమ్మిశెట్టి విజయ్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నృత్యం శరీరానికి, మానసిక ఉల్లాసం ఇస్తుంది అని నృత్యం వలన అనేక ఆరోగ్య లాభాలు ఉన్నాయని అన్నారు. అనంతరం అకాడమి సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి నృత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నృత్య దినోత్సవం సందర్భంగా తంగేళ్ళపల్లి రాజన్న నిరుపేద ఆటో డ్రైవర్ పక్షవాతంతో బాధపడుతున్న అతనికి ఎస్.ఆర్.ఎమ్ ఫిజియోథెరపీ క్లినిక్ ద్వారా ఉచిత ఫిజియోథేరపి ఏర్పాటు చేశారు. వారి కుటుంబానికి 25కిలోల రైస్ బ్యాగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సలహాదారులు గుడికందుల రమేష్, ఉపాధ్యక్షులు ముదారపు శేఖర్, ఆకారం శిరీష్, ఇంచార్జి కొమ్ము అనిల్, అసిస్టెంట్ మాస్టర్ దుర్గప్రసాద్, సాయి, వెంకటేష్, యువరాజ్, విశ్వనాథ్, సోదారి తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి సహాయ సహకారాలతో బెల్లంపల్లి తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో స్థానిక కొంట చౌరస్తా వద్ద అల్పాహారం పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్పాహారం పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలా నన్ను భాగస్వామ్యం చేసిన తిలక్ వాకర్ అసోసియేషన్‌కి కృతజ్ఞతలు తెలిపిన బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్‌నాయకులు నాతరీ స్వామి. ఈ కార్యక్రమంలో తిలక్ వాకర్ అసోసియేషన్ సభ్యులు ప్రధాన కార్యదర్శి నగేష్ కుమార్, ఉపాధ్యక్షులు రంగ రామన్న, సభ్యులు గంట శ్రీనివాస్, రాజేశం, ఘన్ శ్యామ్, వెంకటరాజం, నాగుల లింగయ్య, సత్యం, కనకయ్య, కాంగ్రెస్ నాయకులు బండి లక్ష్మణ్, కనుకుంట్ల రాజేష్, సమ్మిరెడ్డి, రాజేష్, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







# పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఓ.కు ఘనంగా వీడ్కోలు సభ

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి ఏరియా ఏఎస్‌వో బండారి ఓదేలు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సిఎంవోఏఐ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జియం జి.మోహన్ రెడ్డి, బెల్లంపల్లి ఏరియా సేఫ్టీ జియం జాన్ ఆనంద్, సిఎంవోఏఐ సంఘం సెక్రటరి పైడి ఈశ్వర్, మందమర్రి ఏరియా ఉన్నత అధికారులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందమర్రి జియం మాట్లాడుతూ మందమర్రి ఏరియాకు ఏఎస్‌వోగా ఓదేలు ఎనలేని కృషి చేశాడని అతని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సూపర్ బజార్ ఏరియాలోగల వాసవి కన్యక పరమేశ్వరి దేవి ఆలయం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో దేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం వాసవి కన్యకపరమేశ్వరి దేవి భక్తితో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరు ఊరేగింపు సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, సమన్వయకర్త గాండ్ల సమ్మయ్య, మాజీ జెడ్పీటీసీ కోఆప్షన్ సభ్యులు సుదర్శన్‌గౌడ్, మందమర్రి మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఎల్లంకి సత్తయ్య, ఎల్లంకి భీమయ్య, సంఘసభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి అభిమానాన్ని చాటుకున్నారు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ దళిత నెట్‌వర్క్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర బుద్ధవనం చైర్మన్ మల్లెపలి లక్ష్మయ్య ఆదేశాల మేరకు పట్టణంలోని జర్నలిస్టులు ఆదివారం ఏరియా హాస్పిటల్‌లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సభ్యుడు కలవేణ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు నామకరణం చేయడం అభినందనియమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఇంటర్‌నేషనల్ దళిత జర్నలిస్టుల నెట్‌వర్క్ సభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 03 ప్రకారమే తెలంగాణ ఏర్పడిందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి అభిమానాన్ని చాటుకున్నారని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సభ్యులు సుభాష్, గౌతమ్, నరేష్, సదానందం, శ్రీనాథ్ పాల్గొన్నారు.

# 88 వాసవీ క్లబ్‌లతో రూ.2 కోట్ల సేవా కార్యక్రమాలు

## - వాసవిమాత జయంతి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు- వాసవి క్లబ్ గవర్నర్ గురుమూర్తి

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

బడుగు, బలహీనవర్గాలు సమాజంలోని అన్ని వర్గాలలోని నిరుపేదలకు చేయూత కోసం వాసవి వనితా 88 క్లబ్ లతో ఈ సంవత్సరం సుమారు రూ.2 కోట్ల విలువ గల సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు వాసవి క్లబ్ గవర్నర్‌వంగవీటి గురుమూర్తి అన్నారు. ఆదివారం వాసవి మాత జయంతి సందర్భంగా నేరేడుచర్లలో వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించి చిరు



వ్యాపారులకు గొడుగులు, గ్రైండర్ పంపిణీ చేసి అనంతరం స్థానిక శివాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వాసవి జిల్లాపరిధిలో, వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో అమ్మకు గౌరవం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు, వృద్ధులకు ప్రతినెల పెన్షన్ పంపిణీ, ఆడబిడ్డకు ఆసరా పథకం, మహిళలకు కుట్టుమిషన్లు, గ్రైండర్ల పంపిణీ, చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు పంపిణీ



చేస్తున్నట్లు తెలిపారు. భువనగిరిలో వాసవి క్లబ్‌కు శాశ్వత భవనం నిరి ్మస్తున్నట్లు, కోదాడలో వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కెసి.గుప్త విగ్రహం ఏరా ్పటుకు, మరో నాలుగుచోట్ల గాంధీ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాసవి మాత జయంతి సందర ్భంగా స్థానికశివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, 108 రకాల పువ్వులతో గాజులు, గవ్వలు, పగడాలు, నవరత్నాలు, తామరగింజలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కన్యలకు పూజ, మహిళలకు పసుపు కుంకుమ వితరణ చేశారు. ప్రజల దాహార్తిని తీర ్చడం కోసం నేడుప్రారంభించిన చలివేంద్రానికి పాల్వాయి రంగయ్య అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థంకుమారులు పాల్వాయి గోపాలకృష్ణ, పాల్వాయి ప్రభాకర్‌లు వేసవికాలం మొత్తం తాగునీరును అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, రీజనల్ చైర్మన్ రాయపూడి భవాని, జిల్లా ప్రో గ్రామ్ కో ఆర్డినేటర్ కందిబండ వాసంతి, జోన్ చైర్మన్ భువనగిరి లావణ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు, వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గజె ్జల కోటేశ్వరరావు, కోశాధికారి పొలిశెట్టి అశోక్, వనితాక్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, గోళ్ల సుదాకర్, ఊట్కూరు నటరాజ్, శివాలయం



కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, వాసవి వనితాక్లబ్‌ల సభ్యులు ఉప్పల పుల్లయ్య, పాల్వాయి గోపాలకృష్ణ, రాచకొండ అంజయ్య, తడకమళ్ల పరమేశం, నీలా శ్రీనివాస్, గరిణె ప్రతాప్, కందిబండ హరి, పోతుగంటి సత్యనారాయణ, చందా కిషన్, గెల్లి లక్ష్మినారాయణ, కందిబండ సురేష్, కందిబండ నర్మద, గరిణె జ్యోతి, గరిణె రాధిక, పొలిశెట్టి సరస్వతి, రాచకొండ నాగలక్ష్మి, నీలా కళ్యాణి, కందిబండ శోభ, పోతుగంటి పద్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు అక్రమాలపై కెసిఆర్ వ్యాఖ్యలను హైకోర్ట్ సుమోటాగా స్వీకరించాలి

*దామరచర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

దళితబంధులో సొంత పార్టీ ఎమె ్మల్యేలే అవినీతికి పాల్పడ్డారంటూ సాక్షాత్తు ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను హైకోర్టు సుమోటాగా స్వీకరించాలంటూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు ఆదివారం మండలకేంద్రమైన దామరచర్లలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇటీవల సిఎం కెసిఆర్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ దళితబంధు పథకం పంపిణీలో కొందరు ఎమ్మెల్యేలు, వారి అనుచరులు లబ్దిదారులనుండి రెండు నుండి మూడు లక్షలవరకు కమీషన్లు వసూలు చే శారని, అందరి చిట్టా తన దగ్గర



ఉందంటూ తోకలు కత్తిరిస్తానంటే బహిరంగంగా వ్యాఖ్యానించడం అదే వ్యాఖ్యల ను పత్రికలు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగిందని, ఇదే విషయంపై తన వద్ద ఉన్న లిస్ట్ ప్రకారం అవినీతి ఎమ్మెల్యేలను సిఎం కెసిఆర్ భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు అవినీతి పా ల్పడితే ఏసిబి అధికారులు పట్టుకొని ఉదో ్యగిని సస్పెండ్ చేస్తారని అదేవిధంగా అవినీతికి పాల్పడిన ఎమ్మెలే ్యలనుసైతం పార్టీ నుండి బహిష్కరించి మళ్లీ ఎన్నికలలో పోటీ చేయకుండా అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సందాల శంభయ్య, సీనియర్ నాయకులు కొమ్ముదాసు, డాక్టర్ సదానందం, ఆకారపు గోపాల్, విజయ్, రాజేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సిఎమ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి





*గరిడేపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

మండలంలోని 7గ్రామాలలో 34 మంది బాధిత కుటుంబాలకు 13లక్షల 34వేల రూపాయల చెక్కులను ఆదివారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుగులోతు కృష్ణనాయక్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ నాయకులు అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడు కెసిఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సిఎమ్ సహాయనిధి పేదప్రజలకు వరంలాంటిదన్నారు. హుజుర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కృషితో మండలంలో అనారోగ్యానికి గురైన పేద కుటుంబాలకు ఈపథకం ద్వారా చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. శాసనసభ్యులు సైదిరెడ్డి ఆదేశాలతో మండ లానికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందచేసినట్లు తెలిపారు. మండలంలోని గరిడేపల్లిలో ఆరుగురు లబ్ధిదారులకు 2లక్షల30వేల రూపాయలు, పొనుగోడులో 14మందికి 5లక్షల 19వేల రూపాయలు, వెంకట్రామపురంలో ఒకరికి 30వేలు, గడ్డిపల్లిలో ఇద్దరికి లక్షా 20వేల రూపాయలు, కుతుబిషాపురంలో ఆరుగురికి 2లక్షల 7వేల5వందలు, కోనాయిగూడెంలో ఇద్దరికి 90వేలు, వెలిదండలో ముగ్గురికి లక్షా 32వేల రూపాయలు మంజూరయినట్లు తెలిపారు. సంబంధిత బాధిత కుటుంబాలకు ఆయా గ్రామాలకు వెళ్లి చెక్కులను అందచేశారు. మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డితో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు, బిఆర్ ఎస్ మండల, గ్రామ కమిటీల అధ్యక్షులు, సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత నేరేడుచర్లలో మన్‌కీ బాత్



*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిదిలోని పాత నేరేడుచర్లలో ప్రధాన మం త్రి నరేంద్ర మోడీ మన్‌కీ బాత్ 100వ కార్యక్రమాని ్న యువతీ యువకులు, చినా ్నరులు, పెద్దలు, బిజెపి కార్యకర్తలు వీక్షించారు. ఈ కార ్యక్రమంలో బిజెపి పార్లమెంట్ ఇంఛార్జ్ స్వామి, బిజెపి పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, బూత్ అధ్యక్షులు యడవెల్లి సైదిరెడ్డి, కొప్పుల లింగారెడ్డి, శక్తికేంద్రం ఇంఛార్జ్‌లు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్‌రెడ్డి, కిసాన్‌మోర్చా నాయకులు తాటికొండ పరమేశ్వర్‌రెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పద్మ, కొప్పుల లింగారెడ్డి, చింతకుంట్ల భ్రమరాంబి క, నవన్‌రెడ్డి, నాగిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు వీక్షించారు.

# గరిడేపల్లిలో బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవం

*గరిడేపల్లి,ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఆదివారం స్థానిక బ్రహ్మంగారి దేవాలయంలో 333వ ఆరాధన ఉత్సవాలను ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మంగారి కాలంజ్ఞానం ప్రస్తుతం మన కళ్లముందు కనిపిస్తుందని అలాంటి కాలజ్ఞానాన్ని సమాజానికి అందించిన బ్రహ్మంగారి దేవాలయాన్ని నిర్మించడం ఎంతో అదృష్టమని ఆలయ కమిటి చైర్మన్ దేవులపల్లి వెంకటాచారి అన్నారు. కార్య క్రమంలో మండ ల విశ్వబ్రాహ్మణ కమిటీ చైర్మన్ ఉద్దోజు సూర్యనారాయణ చారి, బసవాచారి, పెద్దోజు శ్రీనివాసచారి, నాగార్జున వెంకటాచారి, ధర్మాచారి, బ్రహ్మచారి, నరసింహ చారి, కనకాచారి, ఆకారపు శ్రీనివాసచారి, బాజోజు అప్పాచారి, చిలకమర్రి లోకేంద్రచారి, చిన్నోజు నరసింహచారి, గన్నోజు సత్యనారాయణ చారి తదితరులు పా ల్గొన్నారు.


# కిశోర బాలికలకు ఉచితంగా టైలరింగ్, బ్యూటీషన్ కోర్సులు

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:*

నల్లగొండ దుర్గాబాయి మహిళా శిశు కేంద్రం ద్వారా 14 నుంచి 18 సంవత్సరాల నిండిన కిశోర బాలికలకు అనుముల మండలంలో ఉచితంగా టైలరింగ్, బ్యూటీషన్ కోర్సులు ఇవ్వనున్నట్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల సీడీపీవో గంధం పద్మావతి అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్ కోర్సు 25 మందికి 40 రోజులు, బ్యూటీషన్ కోర్సుల 25 మందికి 30 రోజుల పాటు ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు అసక్తి గల 50 మంది బాలికలు అనుముల ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని అర్హుల వివరాలు అందిన వెంటనే శిక్షణా తేఈలను తెలియపరుస్తామని శిక్షణకు హాజరయ్యే సమయంలో విద్యార్థులు విద్యార్హత, కుల ధృవీకరణ, అదార్ జీరాక్స్ కాఫీలు, నాలుగు ఫోటోలు తీసుకొని హాజరుకావాలని పేర్కొన్నారు.

# శ్రీశ్రీ రచనలు యువతకు స్ఫూర్తిదాయకం

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:*



శ్రీ శ్రీ రచనలు నేటి యువతకు స్ఫూర్తిగయకమని హాలియా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అదివారం హాలియాలోని బస్టాండ్ వద్ద శ్రీరంగం శ్రీనివాసరావు జయంతి కార్యక్రమాన్ని ఉపాధ్యాయ నాయకులు మందా సైదులురావు గౌతమ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మహాకవి శ్రీశ్రీ రచనలు ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి, సమ సమాజ నిర్మాణానికి సాంఘీక దురాచారాలు మూఢ నమ్మకాల నిర్మూలనకు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. ప్రజల గొంతుకకగా శ్రీ శ్రీ ప్రజల హృదయాల్లో నిలచాడని కొనియాడారు. కార్యక్రమంలో బీఅర్ఎస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, పేర్ల రాములు, పేరూరు గౌస్, మక్బూల్‌భాయ్, అనుముల అంజి, పగిడిమర్రి శ్రీనివాస్, బయ్య పరమేశ్, రెడ్డిమళ్ల సురేష్, అనంద్, మల్లీఖార్జున్‌గౌడ్, షేక్ నబీ పాల్గొన్నారు.

# ముందస్తు టీకాతో పలురకాల వ్యాధులు దూరం

## 30వరకు ప్రపంచ ఇమ్యూనైజేషన్ వారోత్సవాలు

ప్రభాతవార్త-నల్లగొండ

ఎవరైనా సరైన సమయంలో వ్యాక్సిన్లు వేసుకోకపోతే చాలా ప్రమాదాలకు గురవుతారు. ముఖ్యంగా చిన్నపిల్లల టీకాలు తీసుకోకపోతే చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా ఇమ్యూనైజేషన్ వల్ల 99శాతం మేరకు పోలియో కేసులు తగ్గాయి. ఈ సందర్భంగా ప్రపంచ ఇమ్యూనైజేషన్ వారోత్సవాలు ఏప్రిల్ 24 నుంచి 30వరకు నిర్వహిస్తారు. ఈసందర్భంగా రోగ నిరోధకత గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, అందరిలోనూ పెంచడం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం. వ్యాక్సిన్లు అనేవి ప్రాణాలను కాపాడతాయి. వ్యాధుల నుంచి రక్షణ ఇస్తాయి.



### ముందస్తు టీకాతో పలు రకాల వ్యాధులు దూరం..

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 16సంవత్సరాల పిల్లల వరకు వివిధ వ్యాధుల నివారణ కోసం ముందస్తుగా టీకా తీసుకోవడంతో పలురకాల వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చు. దీనికోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శనంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిరోధక టీకాలు అందుబాటులో ఉన్నాయి. వీటిపై ప్రజల్లో అవగాహనను మరింత పెంచాలనే లక్ష్యంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా ప్రత్యేకమైన నినాదంతో ఏప్రిల్ చివరివారంలో ప్రపంచ ఇమ్యునైజేషన్ వారోత్సవాలను నిర్వహిస్తోంది. దీని ప్రకారం సోమవారం నుంచి ఈనెల 30వ తేదీ వరకు వారోత్సవాలను వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించనుంది. ఈసారి ఇమ్యునైజేషన్ వారోత్సవాల్లో 'ద బిగ్ క్యాచ్ అప్' నినాదంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శనం చేసింది. ఇటీవల కోవిడ్-19 నివారణ టీకాతో వ్యాధిని చాలామటుకు అదుపులో పెట్టగలిగారు. ముందస్తు వ్యాక్సిన్‌తో పిల్లల్లో కలరా, మశూచి తదితర వ్యాధులు దరిదాపుల్లోకి రావడం లేదు. గతంలో కొన్ని రకాల టీకాలను మాత్రమే ప్రభుత్వం సరఫరా చేయగా మిగతా కొన్ని రకాలను ప్రైవేటులో తీసుకోవాల్సి వచ్చేది. దీనివల్ల పేద ప్రజలకు ఆర్థికంగా భారంగా పరిణమించేది. ఇప్పుడా ఇబ్బందులు లేకుండా అన్ని రకాల టీకాలను ప్రభుత్వ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకురావచ్చు. ఆయా అంశాలపై ప్రపంచ వ్యాప్తగా ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించాలనే లక్ష్యంతో 2012 నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ 'ప్రపంచ ఇమ్యునైజేషన్ వారోత్సవాలు' నిర్వహిస్తుంది.

### అందుబాటులో వ్యాక్సిన్లు..

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన అన్ని రకాల టీకాలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ వైద్యాధికారులు చెబుతున్నారు. ఒక్క ఆదివారం మినహా ప్రతి రోజు పిల్లలకు టీకా వేస్తారు. ఇక్కడ ఉచితంగా ఇస్తున్న కొన్ని రకాల టీకాలను ప్రైవేటులో తీసుకుంటే వేలరూపాయల వరకు ఖర్చువుతుందన్నారు. టీకా కోసం ఆస్పత్రిలో ప్రత్యేక విభాగం ఉందన్నారు. ప్రైవేటుకు వెళ్లి ఆర్థికభారానికి గురయ్యేకంటే ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే ఈ సదుపాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వైద్యాధికారులు చెబుతున్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

శాలిగౌరారం 30 ప్రభాతవార్త



ధాన్యం త్వరగా కొనుగోలు చేయాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. మండలంలో శనివారం ఈదురుగాలులతో కూడిన ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎగుమతులను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు మండలంలోని వల్లాల, అడ్లూరు, శాలిగౌరారం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిసిఎస్ఓ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. జిల్లాలో ధాన్యం రవాణాకు లారీల కొరత లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. మండలంలో మోస్తారుగా కురిసిన వర్షానికి నష్టం వాటిల్ల లేదన్నారు. జిల్లాల్లో ప్రతిరోజు 200 నుంచి 800 వందల లారీల తోటి కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లర్లకు ఎగుమతి జరుగుతుందన్నారు. జిల్లాలలో సుమారు 100 మిల్లుల్లో 3000 మంది హమాలీలతో ధాన్యం దిగుమతి చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 296 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఇప్పటి వరకు 27491 మంది రైతుల నుంచి 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాల్లో ఎస్‌డబ్ల్యూసి మరియు వివిధ ఖాళీగా ఉన్న గోదామును గుర్తించి ధాన్యాన్ని నిల్వ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వర్షం సూచనలు ఉండడం వల్ల సెంటర్ ఇన్‌చార్జిలు రైతులకు వరి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సూపర్‌వైజర్లు ఆఫీసర్లు విధిగా సెంటర్లను సందర్శించవలసిందిగా ఆదేశించారు. అనంతరం వల్లాల సాయి బాలాజీ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు ఆదేశించారు. మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఏసిఎస్ సీఈఓ ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలీస్ కానిస్టేబుల్ రాతపరీక్ష

### 11239మందికిగాను 11128 మంది అభ్యర్థులు హాజరు

ప్రభాతవార్త-నల్లగొండ



పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు నిర్వహించిన తుది వ్రాత పరీక్షకు మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 11239మంది అభ్యర్థులకు గాను 111మంది అభ్యర్థులు గైర్హాజరయాయరు. కాగా 11128మంది హాజరయ్యారని జిల్లా ఎస్‌పి అపూర్వరావు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మిట్లాడుతూ అభ్యర్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులకు ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే వారి మాటలు విని మోసపోవద్దని సూచించారు. అలాంటి వరు ఎవరైనా ఉంటే వెంటనే డయల్ 100కి గానీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.

## రాజాపేటలో శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత అమ్మవారి జయంతి ఉత్సవాలను సాంప్రదాయ బద్ధంగా, అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా చేపట్టారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అమ్మవారి చిత్రపటం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహికంగా కుంకుమార్చన, నామార్చనలు, దీపారాధన, మంగళహారతి ప్రత్యేక భక్తి పాటలు నిర్వహించారు. మహిళలు వెంట తెచ్చిన ప్రసాదాలను నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజ కార్యక్రమాలను నిర్వహించగా స్థానిక ఆర్యవైశ్య మహిళలు పూజల్లో పాల్గొన్నారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా మొక్కుకున్నారు.

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విఫ్ సునీత

భువనగిరి ప్రభాతవార్త:

నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి తన నూతన ఛాంబర్‌ను ప్రారంభించిన సందర్భంగా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాలను మంత్రికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తన నూతన ఛాంబర్‌ను ప్రారంభించిన సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు, మంత్రికి శాలువాలు కప్పి శుభాకాంక్షల తెలిపారు. నూతన సచివాలయం నుండి మరింతగా ప్రజలు ఆశించే ప్రగారంజిక పాలనను అందిస్తామని అన్నారు.



## ఘనంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతోత్సవాలు

చిట్యాల, ఏప్రిల్30, ప్రభాతవార్త:

ఆర్యవైశ్యుల కులదైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతోత్సవాలను చిట్యాల పట్టణ కేంద్రంలోని బిఆర్ ఫంక్షన్ హాలులో ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పందిరి గీతారమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పురోహితుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో గణపతి పూజలతో ప్రారంభించి పదకొండేళ్ళలోపు ఆర్యవైశ్య బాలికలకు కన్యక పూజలు నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమార్చన జరిపించారు. అనంతరం శ్రీవాసవి కన్యక పరమేశ్వరి చరిత్రను స్థానిక ఆర్యవైశ్య మహిళలు పారాయణం చేయగా కార్యక్రమానికి హాజరైన వారు భక్తి శ్రద్దలతో ఆలకించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అమ్మవారి ఆర్యవైశ్యులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కార్యక్రమానికి సహకరించిన దాతలను సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేరటుపల్లి హనుమంతు, పట్టణ అధ్యక్షులు వాసా విద్యాసాగర్, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాస్, కార్యక్రమ ఇంచార్జి మెడిశెట్టి ఉమాశంకర్, మహిళ మండల అధ్యక్షురాలు పోల ధనమ్మ, పట్టణ అధ్యక్షురాలు బెలిదే నర్మద, యువజన విభాగం మండల అధ్యక్షుడు కలకుంట్ల రవి, పట్టణ అధ్యక్షుడు వనమా ప్రవీణ్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పొద్దుటూరి శ్రీను, వనిత క్లబ్ ప్రెసిడెంట్ వనమా హైమా అరుంధతీ కనకదుర్గ ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, డైరక్టర్ బుద్దా విమల, మార్కెట్ డైరక్టర్ ఇమ్మడి వెంకన్న, నాయకులు వేలుపల్లి రవీందర్, వెంకటేశ్వర్లు, బుద్ద కృష్ణమూర్తి, మెడిశెట్టి శ్రవణ్, కొండూరు శ్రావణ్, జగిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



